PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

గురువారం 26-11-2025 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 84 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083



భారత 53వ ప్రధాన న్యాయమూర్తిగా

## జస్టిస్ సూర్యకాంత్ బాధ్యతల స్వీకారం

- 2027 ఫిబ్రవరి 9 వరకు పదవిలో
- తొలి రోజే 17 కేసులపై విచారణ ప్రారంభం
- అత్యవసర లిస్టింగ్‌పై కొత్త నియమాలు అమలు
- కీలక రాజ్యాంగ ధర్మాసనాల్లో సభ్యుడైన న్యాయమూర్తి

న్యూఢిల్లీ: భారత న్యాయవ్యవస్థలో అగ్రపదవిని జస్టిస్ సూర్యకాంత్ సోమవారం స్వీకరించారు. రాష్ట్రపతి భవనంలో జరిగిన వేడుకలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయన చేత ప్రమాణం చేయించారు. హిందీలో దేవుని సాక్షిగా ఆయన ప్రతిజ్ఞ చేశారు. అక్టోబర్ 30న ఆయన సీజేఐగా నియమితులయ్యారు. ఈ హోదాలో ఆయన 2027 ఫిబ్రవరి 9 వరకు సుమారు 15 నెలలు పనిచేయనున్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం జస్టిస్ కాంత్ ప్రధానమంత్రికి నమస్కారం తెలిపారు. జస్టిస్ సూర్యకాంత్ 1962 ఫిబ్రవరి 10న

(మిగతా 2వ పేజీలో)

# తెలంగాణ నోయిడాగా కొడంగల్: సీఎం రేవంత్

- పరిశ్రమలకు రైతులు స్వచ్ఛందంగా భూములు ఇస్తుండటం అభివృద్ధికి బలం
- రూ.5000 కోట్లతో కొడంగల్‌ను విద్యా హబ్‌గా నిర్మిస్తున్నాం
- 3 ఏళ్లలో నారాయణపేట్-కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేస్తాం
- పరిశ్రమలు, ఉద్యోగాలు, రైల్వే లింకులతో కొడంగల్ ముఖచిత్రం మార్చుతున్నాం
- మహిళల ఆర్థిక స్వావలంబన మా ప్రభుత్వ ప్రాధాన్యం



కొడంగల్ : కొడంగల్ ప్రాంతానికి అంతర్జాతీయ పరిశ్రమలను తీసు కొచ్చి పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామని, లగచర్ల పారిశ్రా మికవాడను 'తెలంగాణ నోయిడా'గా అంతర్జాతీయ గుర్తింపు వచ్చేలా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటిం చారు. పరిశ్రమల ఏర్పాటుకు లగచర్లలో భూ సేకరణ చేయ గా కొంతమంది కుట్రలు చేసి అమాయక రైతులను రెచ్చగొట్టి అధికారులపై దాడులు చేయించారని, దాంతో రైతులు అన్యాయంగా కేసుల్లో ఇరుక్కున్నారని చెప్పారు. ప్రభుత్వం భూ నిర్వాసితులతో మాట్లాడి వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకున్న తర్వాత లగచర్ల, హకీంపేట, పోలేపల్లి ప్రాంతాల్లోని రైతులే ముందుకు వచ్చి 3000-4000 ఎకరాల భూమిని ఇవ్వడానికి సిద్ధమయ్యారని వివరించారు. కొడంగల్ నియోజకవర్గంలో ఉన్న సున్నం గనుల వల్ల పరిశ్రమలు, ఉద్యోగాలు కర్ణాటకకు వెళ్లిపోయాయని, త్వరలో కొడంగల్‌లోనే సిమెంట్ పరిశ్రమను ఏర్పాటు చేసి స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు. కొడంగల్ శివారు ఎన్కేపల్లిలో హరేకృష్ణ సంస్థ-అక్షయపాత్ర ఆధ్వర్యంలో నిర్మించనున్న గ్రీన్‌ఫీల్డ్ కిచెన్ నిర్మాణ పనులకు సీఎం రేవంత్ రెడ్డి సోమవారం భూమిపూజ చేశారు. నియోజకవర్గ పరిధిలో రూ.103 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి, కొడంగల్‌ను మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు రూపొందించిన ప్రణాళికలను ఆవిష్కరించారు. కోడంగల్ నియోజకవర్గంలోని 312 ప్రభుత్వ పాఠశాలల్లో 28 వేల విద్యార్థులకు అక్షయపాత్ర ఆధ్వర్యంలో ఉదయం

(మిగతా 2వ పేజీలో)



# ధర్మేంద్ర ఇకలేరు

- బాలీవుడ్ యాక్షన్ హీరోగా ప్రసిద్ధి
- 300పైచిలుకు చిత్రాల్లో అసమాన అభినయం
- చలన చిత్రసీమలో ఓ సువర్ణాధ్యాయానికి తెర

వెండితెరపై హీమ్యాన్‌గా, రొమాంటిక్, యాక్షన్ హీరోగా ప్రేక్షకుల హృదయాల్ని గెలుచుకున్న బాలీవుడ్ లెజెండ్ ధర్మేంద్ర (89) మహాభినిష్క్రమణం చెందారు. సోమవారం ఉదయం ముంబయిలోని స్వగృహంలో ఆయన కన్నుమూశారు. గత కొంతకాలంగా ఆయన శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్నారు. గత నెల 31న ధర్మేంద్ర ఆరోగ్యం విషమించడంతో ముంబయ్‌లోని బ్రీచ్ క్యాండీ హాస్పిటల్‌కి తరలించి చికిత్స అందించారు. ఈ క్రమంలో ఆయన చనిపోయారంటూ వార్తలు దేశమంతా వ్యాపించాయి. ఆయన కోలుకోవాలని అశేష అభిమానలోకం ఆకాంక్షించింది. కానీ ఇంతలోనే ఆరోగ్యం విషమించడంతో ధర్మేంద్ర కన్నుమూశారు. ఆయన మరణవార్తతో బాలీవుడ్ అంతా విషాద ఛాయలు అలుముకున్నాయి. పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు సాంఘిక మాధ్యమాల ద్వారా ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని సంతాపం ప్రకటించారు. కుటుంబ సభ్యులతో పాటు అశేష అభిమానులు తరలిరాగా ముంబయిలోని విల్లే పార్లే స్మశాన వాటికలో సోమవారం సాయంత్రం

(మిగతా 2వ పేజీలో)

# తెలంగాణలో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేసింది




తెలంగాణలో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. మంగళవారం సాయంత్రం నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఈ మేరకు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా 12,728 సర్పంచ్ స్థానాలకు, 1,12,242 వార్డు స్థానాలకు మొత్తం మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించబోతున్నట్లు చెప్పారు. డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహించి, అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల నియమావళి మంగళవారం నుంచే అమల్లోకి వచ్చిందని రాణి కుముదిని స్పష్టం చేశారు.



మహిళా సంఘాలకు నేడు భారీగా

# వడ్డీరహిత రుణాలు

- 3.5 లక్షల సంఘాలకు రూ.304 కోట్ల పంపిణీ ప్రణాళిక
- నియోజకవర్గ కేంద్రాల్లో ఏకకాలంలో కార్యక్రమం
- అధికారులదగ్గర సమన్వయం పెంపు ఆదేశాలు
- ముందస్తు ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తప్పుబట్టిన డిప్యూటీ సీఎం
- చీరల పంపిణీపై జిల్లా కలెక్టర్ల పనితీరుకు ప్రశంసలు

# బీసీలను కాంగ్రెస్ మోసం చేసింది

- ఢిల్లీలో కాంగ్రెస్ ద్రోహాన్ని బహిర్గతం చేస్తాం: కేటీఆర్
- రాహుల్ 42% రిజర్వేషన్ విషయాన్ని పార్లమెంటులో చర్చకు తేవాలి
- బీసీ సమస్యలపై వచ్చే సమావేశాల్లో రాష్ట్ర ఎంపీలు గళమెత్తాలి
- బీజేపీ కూడా బీసీలపై అన్యాయం చేస్తోంది
- బీఆర్ఎస్ కార్పొరేటర్లకు భవిష్యత్‌లో కీలక స్థానాలు

హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్ర బీసీలకు కాంగ్రెస్ చేసిన ద్రోహాన్ని మరియు ఆ పార్టీ నేత రాహుల్ గాంధీ చేసిన అన్యాయాన్ని ఢిల్లీలో బహిర్గతం చేస్తామని తెలిపారు. ఎన్నికల ముందు బీసీ డిక్లరేషన్ పేరిట ఇచ్చిన హామీలన్నింటినీ కాంగ్రెస్ నిర్లక్ష్యం చేసిందని, ప్రతి దశలో బీసీలను వంచిస్తున్న పార్టీని ప్రజల ఎదుట నిలదీస్తామని చెప్పారు. తెలంగాణలో 42 శాతం బీసీ రిజర్వేషన్‌లు అమలు చేస్తున్నట్లు దేశవ్యాప్తంగా ప్రచారం చేస్తున్న రాహుల్ గాంధీకి నిజమైన నిబద్ధత ఉంటే ఈ అంశాన్ని పార్లమెంటులో చర్చకు తేవాలన్నారు. అవసరమైతే ప్రైవేట్ మెంబర్ బిల్లు కూడా



# వనపర్తిలో నిరంజన్ రెడ్డి అవినీతి ప్రజలకు తెలుసు: కవిత

- అంగడి భూములు కబ్జా చేసి మూడు ఫామ్‌హౌస్‌లు నిర్మించాడని ఆరోపణ
- హరీశ్‌రావు నిరంజన్ అవినీతిని కప్పిపుచ్చాడని విమర్శ
- బీఆర్ఎస్‌కు వనపర్తిలో భవిష్యత్తే లేదని కవిత స్పష్టం
- నిరంజన్‌పై చర్యలు తీసుకోకపోవడంపై కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రశ్నలు





## ఓఆర్ఆర్‌పై ఆగి ఉన్న కారులో మంటలు, వ్యక్తి సజీవదహనం

- హనుమకొండకు చెందిన దుర్గాప్రసాద్ మృతి
- మియాపూర్ నుంచి స్వగృహానికి వెళ్తూ విషాదం

# ఐ బొమ్మ రవి పైరసీ రహస్యాలు బహిర్గతం 100 కోట్ల లావాదేవీల గుర్తింపు

- సైబర్ క్రైం దర్యాప్తులో ని భారీ డబ్బు ప్రవాహం వెలుగులోకి
- ప్రకటనలు, బెట్టింగ్ యాప్‌లతో కోట్ల రూపాయల ఆదాయం
- టెలీగ్రాం గ్రూపుల్లో సీక్రెట్‌గా సినిమాల కొనుగోలు
- క్రిప్టోలో భారీ లావాదేవీలు గుర్తించిన పోలీసులు



హైదరాబాద్: పైరసీ సినిమాల కేసులో అరెస్టయిన ఐ బొమ్మ వెబ్‌సైట్ నిర్వాహకుడు రవి కస్టడీ గడువు ముగియడంతో పోలీసులు అతన్ని చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఐదు రోజుల పోలీసు కస్టడీలో రవిని విచారించిన సైబరాబాద్ సైబర్ క్రైం అధికారులు అనేక కీలక అంశాలను బయటకు తీసుకొచ్చారు. రవి గత ఐదేళ్లుగా ఒంటరిగానే ఐ బొమ్మ వెబ్‌సైట్‌ను

(మిగతా 2వ పేజీలో)

# ధర్మేంద్ర ఇకలేరు



ధర్మేంద్ర అంత్యక్రియలు పూర్తయ్యాయి. తెరపై స్మగ్లర్ల పాలిటి సింహస్వప్నం.. బందిపోట్ల కాలయముడు.. అమ్మాయిల మానసచోరుడు.. హీరోయిజానికి అసలు పేరు.. ధీరత్వానికి మారుపేరు.. వెండితెర రాబిన్‌హుడ్.. వెరసి ధర్మేంద్ర కేవల్ క్రిషన్ డియోల్. ఉరఫ్ ధర్మేంద్ర. అందుకే ప్రేక్షకులు ఆయన్ని ప్రేమతో 'హీమ్యాన్' అని పిలుచుకున్నారు. బాలీవుడ్ తొలితరం హీరోలుగా దిలీప్‌కుమార్, రాజ్‌కపూర్, దేవానంద్‌లది ఓ తరం అయితే.. రాజేష్‌ఖన్నా, ధర్మేంద్రలది మరో తరం. బాలీవుడ్‌లో అత్యధిక ప్రజాదరణ పొందిన హీరోల్లో లెజెండ్ ధర్మేంద్ర ఎప్పుడూ ముందు వరుసలోనే ఉంటారు. 1935 డిసెంబర్ 8న పంజాబ్ లూథియానా జిల్లాలోని నస్రలీలో జన్మించిన ధర్మేంద్ర బాల్యం అంతా ఆ పక్కనే ఉన్న సహ్నేవాల్‌లో సాగింది. ఆయన తండ్రి కిషన్ సింగ్ డియోల్ అక్కడి ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా పనిచేసేవారు. 1952లో ధర్మేంద్ర మెట్రిక్యులేషన్ పూర్తి చేశారు. ఫిల్మ్‌ఫేర్ పత్రిక నిర్వహించిన న్యూ టాలెంట్ పురస్కారానికి ఎంపికైన ఆయన.. సినిమాల్లో పనిచేయాలనే ఉత్సాహంతో పంజాబ్ నుంచి 1960లో ముంబై చేరారు. అదే ఏడాది విడుదలైన 'దిల్ భీ తేరా హమ్ భీ తేరే' నటుడిగా ఆయన తొలి సినిమా. అందులో 'అశోక్' అనే పాత్ర పోషించారాయన. 'మేరా గావ్ మేరా దేశ్'తో యాక్షన్ బాట 1960-67 మధ్య కాలంలో సూరత్ ఔర్ సీరత్, బందినీ, దుల్హన్ ఏక్ రాత్‌కీ, పూజా కే ఫూల్, బెహ్రాన్ ఫిర్ భీ ఆయేంగే, ఆయే మిలన్ కి బేలా, మై భీ లడ్కీ హూ, కాజల్, పూర్ణిమా తదితర చిత్రాల ద్వారా రొమాంటిక్ హీరోగా పేరు తెచ్చుకున్నారు ధర్మేంద్ర. ఆ సమయంలో అమ్మాయిలు ఆయన్ని అమితంగా ఇష్టపడేవారు. అయితే.. ధర్మేంద్ర కెరీర్‌కి మేలి మలుపు మాత్రం 'ఫూల్ ఔర్ పత్తర్'. 1966లో వచ్చిన ఈ సినిమా ధర్మేంద్రకు మాస్ ఇమేజ్‌ని తెచ్చిపెట్టింది. తొలిసారి అందులో ఆయన రాబిన్‌హుడ్ తరహా పాత్రను పోషించారు. ఆ ఏడాది బాలీవుడ్‌లో అత్యధిక వసూళ్లు సాధించిన సినిమా ఇదే. అందులోని నటనకు గాను, ఉత్తమ నటుడిగా ఫిల్మ్‌ఫేర్ అవార్డు కూడా అందుకున్నారు ధర్మేంద్ర. ఆ సినిమా తెలుగులో ఎన్టీఆర్ హీరోగా 'నిండుమనసులు' పేరిట రీమేక్ అయి అఖండ విజయాన్ని అందుకుంది. తమిళంలో ఎమ్జీయార్ సైతం ఆ సినిమాను రీమేక్ చేసి విజయాన్ని అందుకున్నారు. 1971లో వచ్చిన 'మేరా గావ్ మేరా దేశ్' చిత్రం ధర్మేంద్రను యాక్షన్ హీరోగా మరో మెట్టు మీద నిలబెట్టింది. అప్పటికే మాస్ హీరోగా ఎదిగిన ధర్మేంద్రను గొప్ప నటుడిగా నిలబెట్టిన సినిమా 'అనుపమ'. ఈ సినిమాలో ఆయన నటనకు విమర్శకుల ప్రశంసలు లభించాయి. ఇంకా ధర్మవీర్, చుప్కే చుప్కే .. ఇలా చెప్పుకుంటూ పోతే ఆయన కెరీర్‌లో ఎన్నో ఆణిముత్యాలు. దాదాపు 300లకు పైచిలుకు చిత్రాల్లో నటించారాయన. నటనకు రిటైర్మెంట్ అనేదే ఉండదని ప్రగాఢంగా నమ్మే వ్యక్తి ధర్మేంద్ర. అందుకే.. శరీరం సహకరిస్తున్నంత వరకూ నటిస్తూనే ఉంటానని ఆయన గతంలో ఎన్నో ఇంటర్వ్యూల్లో చెప్పారు. చెప్పినట్టే అవకాశం వచ్చినప్పుడల్లా నటిస్తూనే ఉన్నారు. ఆయన చివరి చిత్రం 'ఇక్కీస్'. శ్రీరామ్ రాఘవన్ దర్శకత్వం వహించిన ఈ సినిమా డిసెంబర్ 25న విడుదల కానుంది. %ఇష్టుతీఎవఅతీఖ్సుఖంంవ% ఏడాదిలో ఏడు హిట్లు జోనర్ ఏదైనా తన పాత్రలో పరకాయప్రవేశం చేసేవారు ధర్మేంద్ర. దాదాపు 60 ఏళ్లకు పైగా సాగిన సుదీర్ఘ నటప్రస్థానంలో 300 పైచిలుకు చిత్రాల్లో అనితరసాధ్యమైన నటనతో మెప్పించారు. వాటిలో ఎన్నో చిత్రాలు బాక్సాఫీస్ వద్ద రికార్డు సృష్టించాయి. బలమైన దేహధారుడ్యం కలిగి ఉండటం వల్ల యాక్షన్ రోల్స్ ఆయనకు 'హీ మ్యాన్' అనే బిరుదుని తెచ్చి పెట్టాయి. 80దశకంలో ధర్మేంద్ర రోజుకి మూడు నాలుగు షిఫ్టుల్లో పనిచేసేవారు. ఒకే ఏడాదిలో (1987) ఏడు హిట్లు (లోహ, దాదాగిరి, హకుమత్, ఆగ్ హై ఆగ్, వతన్ కే రఖ్‌వాలే, ఇన్‌సాఫ్ కౌన్ కరేగా, మేరా కరమ్ మేరా ధరమ్) సాధించిన హీరోగా ధర్మేంద్ర రికార్డు సృష్టించారు. తన కుమారులు బాబీ డియోల్, సన్నీ డియోల్‌తో కలిసి ధర్మేంద్ర అప్నే, యమలా పగ్లా దీవానా వంటి చిత్రాల్లో నటించారు. సన్నీ డియోల్‌తో ఆయన నిర్మించిన 'ఘాయల్' చిత్రం బాలీవుడ్‌లో బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచింది. ఇక ధర్మేంద్ర, గాయకుడు మహ్మద్ రఫీ కాంబినేషన్‌లో వచ్చిన పాటలు అలనాడు శ్రోతల్ని ఎంతగానో అలరించాయి. వారి కలయికలో వందకుపైగా పాటలు సంగీతప్రియుల్ని రంజింపజేశాయి. అండర్‌వరల్డ్‌కు బెదరని హీమ్యాన్ 1980-90దశకంలో బాలీవుడ్‌పై అండర్‌వరల్డ్ ప్రభావం ఎక్కువగా ఉండేది. చాలా మంది తారలు అండర్‌వరల్డ్‌తో రాజీ ధోరణితో ఉండేవారు. కానీ ధర్మేంద్ర మాత్రం వారి బెదిరింపులకు ఏనాడు లొంగలేదని చెబుతారు. ఎవరైనా ఆయన్ని భయపెట్టడానికి ప్రయత్నిస్తే 'మీరు నాకు హాని తలపెట్టాలని ప్రయత్నిస్తే మా సహ్నేవాల్ గ్రామం (ధర్మేంద్ర సొంత ఊరు) మొత్తం ముంబయికి తరలివస్తారు. మీరు ఓ పదిమంది ఉంటారు కావొచ్చు..కానీ మా గ్రామం ఒక సైన్యంతో సమానం. నాతో అనవసరంగా పెట్టుకోకండి' అంటూ ధర్మేంద్ర స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చేవారని బాలీవుడ్‌లో ఆయన సన్నిహితులు చెబుతారు. యాదోంకీ బారాత్ నాసిర్ హుస్సేన్ దర్శకత్వంలో 1973లో విడుదలైన 'యాదోంకీ బారాత్' బాలీవుడ్ సంచలన చిత్రాల్లో ఒకటి. సలీం-జావేద్ ద్వయం కథను అందించిన ఈ సినిమా అప్పటివరకూ ఉన్న బాలీవుడ్ రికార్డులన్నింటినీ తిరగరాసింది. ఇందులో యాంగ్రీ యంగ్‌మేన్‌గా ధర్మేంద్ర నటనకు జనం జేజేలు పలికారు. సినిమాకు బ్రహ్మరథం పట్టారు. బాలీవుడ్ సినిమా చరిత్రలోనే 'యాదోంకీ బారాత్' ఓ అధ్యాయం. ఈ కథ తెలుగులో ఎన్టీఆర్ హీరోగా 'అన్నదమ్ముల అనుబంధం' పేరుతో విడుదలై ఇక్కడ కూడా అఖండ విజయాన్ని అందుకుంది. తమిళంలో ఎమ్జీయార్ కూడా ఈ సినిమాను రీమేక్ చేశారు. ఈ సినిమాతో బాలీవుడ్‌లో నంబర్‌వన్ హీరోగా అవతరించారు ధర్మేంద్ర. హేమమాలినితో వివాహం ధర్మేంద్ర, హేమమాలిని అప్పట్లో హిట్ పెయిర్. రాజా జానీ, సీతా ఔర్ గీతా, నయా జమానా, పత్తర్ ఔర్ పాయల్, తుమ్ హసీన్ మై జవాన్, జుగ్ను, దోస్త్, చరస్, చాచా భతీజా, అజాద్ చిత్రాల్లో వారిద్దరూ కలిసి నటించారు. ఇండియన్ క్లాసిక్ 'షోలే'లోనూ వీరిద్దరే హీరోహీరోయిన్లు. వీరిద్దరూ కలిసి నటించిన ప్రతి సినిమా విజయం సాధించడం విశేషం. ఈ ప్రయాణంలోని పరిచయం ప్రేమగా మారి 1980లో హేమమాలినీని వివాహం చేసుకున్నారు ధర్మేంద్ర. అప్పటికే ఆయన వివాహితుడు. 1954లోనే ప్రకాష్ కౌర్‌తో ఆయన వివాహం జరిగింది. ధర్మేంద్రకు ఆరుగురు సంతానం. వారిలో సన్నీడియోల్, బాబీ డియోల్, ఇషా డియోల్, అహ్నా డియోల్ సినీ తారలుగా రాణిస్తున్నారు. వీరిలో ఇషా డియోల్, అహ్నా డియోల్.. హేమమాలినికి పుట్టిన సంతానం. ఇంకా తొలి భార్య సంతానంగా విజేత, అజీత పేర్లతో ఇద్దరు కుమార్తెలు కూడా ఉన్నారు. రాజకీయాల్లోనూ తనదైన ముద్ర వేశారు ధర్మేంద్ర. 2004లో బికనీర్ నుంచి భారతీయ జనతాపార్టీ ఎంపీగా గెలుపొందారు. బాలీవుడ్ లెజెండ్‌గా సుదీర్ఘమైన నట ప్రస్థానాన్ని సాగించిన ధర్మేంద్రకు కేంద్రప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారంతో గౌరవించింది. అంతేకాక, ఫిల్మ్‌ఫేర్ 'లైఫ్ అఛీవ్‌మెంట్' అవార్డును కూడా అందుకున్నారాయన.

## భారత 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ బాధ్యతల స్వీకారం



హర్యానాలోని హిసార్ జిల్లాలో మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. కురుక్షేత్ర విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్రంలో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేసి, చిన్న పట్టణంలో న్యాయవాదిగా వృత్తి ప్రారంభించారు. వరుసగా పంజాబ్-హర్యానా హైకోర్టు న్యాయమూర్తిగా, అనంతరం 2018 అక్టోబర్ 5న హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించారు. ప్రమాణ స్వీకారం అనంతరం, అప్పటి సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ తన అధికారిక వాహనాన్ని కొత్త సీజేఐకి అప్పగించారు. నిబంధనల ప్రకారం పదవీ విరమణ చేసిన ప్రధాన న్యాయమూర్తులు తమ అధికారిక నివాసాలు, ప్రభుత్వ సౌకర్యాలను ఖాళీ చేయాల్సి ఉంటుంది.

**కీలక రాజ్యాంగ వ్యవహారాల్లో జస్టిస్ సూర్యకాంత్ పాత్ర**

అత్యంత ప్రాధాన్యమైన కేసులను విచారించిన ధర్మాసనాల్లో ఆయన సభ్యుడిగా ఉన్నారు. జమ్ముకశ్మీరుకు ఇచ్చిన ప్రత్యేక ప్రతిపత్తి (అధికరణ 370) రద్దును సవాల్ చేసే పిటిషన్లు, ఎలక్టోరల్ బాండ్లపై రాజ్యాంగపరమైన తీర్పు, పెగాసస్ గూఢచర్య వ్యవహారం, రాజద్రోహ చట్టాన్ని నిలిపివేసిన తీర్పు వంటి ఎన్నో ప్రముఖ కేసుల్లో ఆయన భాగస్వామ్యం ఉంది. బీహార్ ఓటర్ల జాబితాల్లో ప్రత్యేక సవరణ వల్ల తొలగించిన 65 లక్షల పేర్లను బహిర్గతం చేయాలని తీర్పునిచ్చిన ధర్మాసనంలో కూడా ఆయన సభ్యుడిగానే ఉన్నారు. దేశంలోని అన్ని బార్ అసోసియేషన్లలో మూడింట ఒక వంతు సీట్లను మహిళలకు కేటాయించాలని ఇచ్చిన తీర్పు కూడా ఆయన బెంచ్‌దే. ఓటర్ల జాబితా (సర్)పై దాఖలైన పిటిషన్ల పరిశీలన ఆయన ధర్మాసనం కొనసాగిస్తోంది.

**సీజేఐగా తొలి రోజుకొత్త విధాన సూచనలు**

జస్టిస్ సూర్యకాంత్ బాధ్యతలు చేపట్టిన వెంటనే తొలి రోజే 17 కేసులను విచారించారు. అత్యవసర లిస్టింగ్ వ్యవస్థలో మార్పులు చేస్తూ, ఇకపై ఇటువంటి అభ్యర్థనలు రాతపూర్వకంగా తప్పనిసరిగా సమర్పించాలన్నారు. మరణశిక్ష, వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం వంటి అసాధారణ పరిస్థితుల్లోనే మౌఖిక అభ్యర్థనలకు అనుమతి ఉన్నదని తెలిపారు.

**నల్సా ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా జస్టిస్ విక్రమ్ నాథ్**

జాతీయ న్యాయ సేవల ప్రాధికార సంస్థ (నల్సా) ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా జస్టిస్ విక్రమ్ నాథ్ నియమితులయ్యారు. ఈ నియామకం వల్ల న్యాయం అందుబాటులో లేని వర్గాలకు సేవలందించే ప్రక్రియ మరింత వేగవంతం అవుతుందని భావిస్తున్నారు. నల్సా దేశవ్యాప్తంగా బలహీన వర్గాలకు న్యాయం చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తోంది.

## డిసెంబర్ 17లోపు రూ.5,100 కోట్లు చెల్లించాలి

### ::: సందేసర సోదరుల కేసులో సుప్రీం కీలక తీర్పు



గుజరాత్‌కు చెందిన వ్యాపారవేత్తలు సందేసర సోదరుల భారీ ఆర్థిక మోసం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. పలు బ్యాంకుల నుంచి వేల కోట్ల రూపాయల రుణాలు తీసుకుని ఎగవేతకు పాల్పడ్డారని ఆరోపణలు ఎదుర్కొంటున్న వారికి సుప్రీం కోర్టు పెద్ద ఉపశమనం కలిగించే తీర్పును ఇచ్చింది. రుణదాతలకు రూ.5,100 కోట్లు వన్‌టైమ్ సెటిల్‌మెంట్‌గా చెల్లించేందుకు సోదరులు సిద్ధమయ్యారని కోర్టుకు తెలియగా, దీనికి ధర్మాసనం అంగీకరించింది. డిసెంబర్ 17లోపు ఈ మొత్తాన్ని డిపాజిట్ చేస్తే, సీబీఐ, ఈడీ, పీఎంఎల్ఏ కింద నమోదైన అన్ని క్రిమినల్ కేసుల విచారణను నిలిపివేస్తామని స్పష్టంచేసింది. నితిన్ సందేసర, చేతన్ సందేసర, దీప్తి సందేసర కుటుంబ సభ్యులతో కలిసి స్టెర్లింగ్ బయోటెక్ పేరుతో పెద్ద స్థాయి వ్యాపార సామ్రాజ్యాన్ని నడిపారు. ఈ సంస్థ భారత్‌తో పాటు విదేశీ బ్యాంకుల నుంచి సుమారు రూ.14,000 కోట్లకు పైగా రుణాలు తీసుకుని వాటిని డొల్ల సంస్థల ద్వారా విదేశాలకు మళ్లించారని కేంద్ర దర్యాప్తు సంస్థలు నిర్ధారించాయి. ఈ స్కామ్ భారత్‌లోని అతిపెద్ద బ్యాంకింగ్ మోసాలలో ఒకటిగా పరిగణించబడుతోంది. స్టెర్లింగ్ బయోటెక్‌పై పలువురు బ్యాంకులు మరియు దర్యాప్తు సంస్థలు తగ్గిన సంఖ్యలో కాదు ం పదుల సంఖ్యలో కేసులు నమోదు చేశాయి. సుప్రీం కోర్టు ముందూ ఈ కేసులు చాలాకాలం నుంచి కొనసాగుతున్నాయి. అయితే రుణాల్ని తిరిగి చెల్లించేందుకు సిద్ధమైన సందేసరుల ప్రతిపాదనను కోర్టు అనుకూలంగా పరిగణించి, ప్రజాధనాన్ని తిరిగి రప్పించడం అత్యంత ముఖ్యమని వ్యాఖ్యానించింది. ఒకసారి నష్టం చేసిన మొత్తాన్ని పూర్తిగా చెల్లించిన తర్వాత క్రిమినల్ విచారణ కొనసాగించడం ప్రయోజనం ఉండదని ధర్మాసనం స్పష్టం చేసింది.

## ఓఆర్‌ఆర్‌పై ఆగి ఉన్న కారులో మంటలు, వ్యక్తి సజీవదహనం

### హనుమకొండకు చెందిన దుర్గాప్రసాద్ మృతి

### మియాపూర్ నుంచి స్వగ్రామానికి వెళ్తూ విషాదం



హైదరాబాద్ : ఔటర్ రింగ్ రోడ్డుపై తెల్లవారుజామున జరిగిన ఘోర ప్రమాదంలో ఓ వ్యక్తి సజీవదహనం అయ్యాడు. మేడ్చల్ జిల్లా శామీర్‌పేట పరిధిలో సోమవారం ఉదయం చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికులను కలచివేసింది. హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలం జైగిరి గ్రామానికి చెందిన తల్లపల్లి దుర్గాప్రసాద్ (34) టీవీ చానెల్‌ను నడుపుతూ నగరానికి పని నిమిత్తం ఆదివారం రాత్రి వచ్చారు. మియాపూర్‌లోని బంధువుల వద్ద రాత్రి బస చేసిన దుర్గాప్రసాద్ తెల్లవారుజామున స్వగృహానికి బయల్దేరారు. ఉదయం 4.30 ప్రాంతంలో ఓఆర్‌ఆర్‌పై శామీర్‌పేట ప్రాంతానికి చేరుకున్నప్పుడు ఆయన ప్రయాణిస్తున్న టీఎస్ 03 ఎఫ్‌డీ 7688 నంబర్ గల ఎకో స్పోర్ట్స్ కారు రోడ్డు పక్కన ఆగిన క్షణాల్లోనే ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటలు క్షణాల్లోనే వాహనాన్ని పూర్తిగా చుట్టుకుని దుర్గాప్రసాద్ బయటకు రావడానికి వీలు లేకపోయింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు మంటలను అదుపుచేసినా అప్పటికే దుర్గాప్రసాద్ పూర్తిగా కాలిపోయి అస్థిపంజరంగా మారిపోయాడు. సంఘటన స్థలంలో క్లూస్ టీం సాక్ష్యాలను సేకరించింది. కారు ఆగి ఉన్న సమయంలోనే మంటలు ప్రారంభమైనట్టు ప్రాథమికంగా గుర్తించినట్లు శామీర్‌పేట సీఐ శ్రీనాథ్ తెలిపారు. అగ్నిప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు కొనసాగుతోంది.

## వనపర్తిలో నిరంజన్ రెడ్డి అవినీతి ప్రజలకు తెలుసు: కవిత



వనపర్తి : వనపర్తిలో నిరంజన్ రెడ్డి చేసిన అవినీతే అక్కడ బీఆర్ఎస్ ఓటమికి ప్రధాన కారణమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రంగా ఆరోపించారు. రెండో రోజు 'జాగృతి జనం బాట'లో భాగంగా వనపర్తిలో పర్యటించిన ఆమె, స్థానిక ప్రజలు, నాయకులతో మాట్లాడిన తర్వాత మీడియాతో మాట్లాడుతూ పార్టీ పరిస్థితికి కారణం అవినీతి నాయకులే అని స్పష్టం చేశారు. నిరంజన్ రెడ్డి కృష్ణా పరివాహక ప్రాంతంవనపర్తి, పెబ్బేరులో అంగడి స్థలాలను కబ్జా చేసి మూడు ఫామ్‌హౌస్‌లు నిర్మించాడని కవిత ఆరోపించారు. ఒక ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వకుండా నీళ్లనిరంజన్ రెడ్డి అనే పేరు ప్రజలే పెట్టుకున్నారని ఆమె విమర్శించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు పలువురు నేతలు మూడేసి ఫామ్‌హౌస్‌లు నిర్మించుకున్నారని కూడా ఆమె మండిపడ్డారు. నిరంజన్ రెడ్డి అవినీతిని మాజీ మంత్రి హరీశ్‌రావు కప్పిపుచ్చారని, ఆయన పెద్దసారు దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లకుండా అడ్డుకున్నారని కవిత ఆరోపించారు. తనపై మునుపు వ్యక్తిగత దూషణలు చేసిన నిరంజన్‌కు మరోసారి ఆ రీతిలో మాట్లాడితే పుచ్చలేస్తానని తీవ్ర హెచ్చరిక జారీ చేశారు. "తండ్రి వయసున్నా గౌరవిస్తూ ఉన్నాను. లేకపోతే ఊరుకునే ప్రసక్తే లేదు" అని ఆమె స్పష్టం చేశారు.కవిత మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నిరంజన్‌రెడ్డిపై ఏ చర్యలూ తీసుకోకపోవడాన్ని ప్రశ్నించారు. "హరీశ్‌రావు%-%కాంగ్రెస్ ప్రభుత్వ సంబంధాల వల్లే నిరంజన్ పై విచారణ జరగడం లేదు" అని విమర్శించారు. వనపర్తిలో బీఆర్ఎస్ పార్టీ ఇక ఎప్పటికీ గెలవలేని పరిస్థితిని నిరంజన్ రెడ్డి పుట్టించాడని ఆమె తెలిపారు.గత 10 ఏళ్లలో 32 మంది బీసీలపై కేసులు పెట్టి వారిని చిత్రహింసలకు గురిచేయడం కూడా పెద్దసారుకు తెలియదని కవిత అన్నారు. "ఈ అవినీతి, దోపిడీ అంతా మీడియా ద్వారా పెద్దసారు దృష్టికి తీసుకెళ్తాను" అని ఆమె ప్రకటించారు. నిరంజన్ రెడ్డి అవినీతి పై వెంటనే విచారణ ప్రారంభించి చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## తెలంగాణ నోయిడాగా కొడంగల్: సీఎం రేవంత్

అల్పాహారం అందిస్తున్నామని, విద్యార్థి ఆకలితో ఇబ్బంది పడకూడదన్న తల్లిదండ్రుల ప్రేమతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని చెప్పారు. దీనివల్ల ఈ ఏడాదిలోనే పాఠశాలల్లో 5000 మంది విద్యార్థుల సంఖ్య పెరిగిందని తెలిపారు. విద్య మరియు సాగునీటి రంగాలను ప్రభుత్వం ప్రధాన ప్రాధాన్యాలుగా తీసుకున్నామని, గత 70 సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైన కొడంగల్‌ను 2034 నాటికి దేశంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని వెల్లడించారు. విద్యే తరగని ఆస్తి అని, తెలంగాణ పునర్నిర్మాణంలో ఇక్కడి విద్యార్థులను భాగస్వాములను చేసేందుకు రూ.5000 కోట్లతో ఎడ్యుకేషన్ క్యాంపస్‌ను నిర్మిస్తున్నామని చెప్పారు. ఉస్మానియా యూనివర్సిటీలో కూడా లేని కొన్ని విభాగాలను ఇక్కడ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రం నలుమూలల నుండి మంచి చదువుల కోసం విద్యార్థులు ఇక్కడికి వచ్చేలా విద్యాసంస్థలను ఏర్పాటు చేస్తున్నామని రేవంత్ వివరించారు. కొడంగల్ ప్రజల 70 ఏళ్ల కల త్వరలో నెరవేరబోతోందని, పరిగి-కొడంగల్-నారాయణపేట్-మక్తల్ మీదుగా కర్ణాటకకు వెళ్లే వికారాబాద్-కృష్ణా రైల్వే లైన్ పనులు త్వరలో ప్రారంభమవుతాయని చెప్పారు. రైతులు స్వచ్ఛందంగా భూములు ఇచ్చేందుకు ముందుకు వచ్చినందున రూ.5000 కోట్లతో నారాయణపేట్-కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును మూడు ఏళ్లలో పూర్తి చేసి ప్రతి ఎకరాకు కృష్ణా జలాలను అందిస్తామని పేర్కొన్నారు. ఆర్థిక స్వాతంత్ర్యాన్ని పెంచేందుకు మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించడం, వారిని వెయ్యి ఆర్టీసీ బస్సుల యజమానులుగా చేయడం, పెట్రోలు పంపులు, సోలార్ విద్యుత్ ప్లాంట్ల నిర్వహణ బాధ్యతలను మహిళలకు అప్పగించడం ద్వారా వారిలో ఆర్థిక స్వావలంబన పెంచుతున్నామని తెలిపారు. అభివృద్ధిలో ఆడబిడ్డలు అండగా ఉండాలని కోరారు. ప్రజలకు పంచేందుకు అసైన్డ్ భూములు లేవని, కోట్లాది రూపాయలు లేవని, తానూ చేయగలిగింది మంచి చదువులు చెప్పించడమేనని, సమస్యలకు చదువే మార్గమని రేవంత్ స్పష్టం చేశారు. త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికల్లో మంచి వ్యక్తులను సర్పంచులుగా ఎన్నుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మూడు నాలుగు రోజుల్లో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశముందని తెలిపారు. గ్రామాభివృద్ధికి కట్టుబడి పనిచేసే వారినే ఎన్నుకోవాలని సూచించారు. అనంతరం నియోజకవర్గంలోని స్వయం సహాయక సంఘాలకు రూ.300 కోట్ల వడ్డీలేని రుణాల చెక్కులు అందజేశారు. మహిళా శక్తి పథకంలో భాగంగా మద్దూరు మండల మహిళా సమాఖ్య నడపనున్న బస్సును జెండా ఊపి ప్రారంభించారు.

## నేడో రేపో పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

అవకాశాలు ఉన్నాయి. ఈ సందర్భంలో ప్రభుత్వం తరఫున పీఆర్ఆర్‌డీ కోర్టుకు తమ వద్ద అన్నివిధాలా ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయని, రిజర్వేషన్లు 50 శాతం లోపు ఉంచి ముందుకు సాగుతున్నామని తెలియజేయనుంది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ కూడా ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పూర్తయ్యాయని కోర్టుకు నివేదించనుంది. అలాగే మంగళవారం జరగనున్న కేబినెట్ సమావేశంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణపై, తేదీల నిర్ణయంపై చర్చ జరగనుందని తెలుస్తోంది. ఈ సమస్త పరిణామాల నేపథ్యంలో పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ మంగళవారం లేదా బుధవారం విడుదలయ్యే అవకాశాలు ఉన్నట్లు అధికారులు భావిస్తున్నారు. ఇదే సమయంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ. రాణీకుముదిని జిల్లా పరిశీలకులతో సమావేశం నిర్వహించి ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలనీ, ఎలాంటి తప్పులు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. హైకోర్టు నుంచి స్పష్టత వచ్చిన వెంటనే ఎన్నికలు జరిగే అవకాశాలు ఉండటం వల్ల అన్ని విధాలా సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.

## ఐ బొమ్మ రవి పైరసీ రహస్యాలు బహిర్గతం

## 100 కోట్ల లావాదేవీల గుర్తింపు

నడుపుతూ కొత్త సినిమాలను పైరసీ చేసి అప్‌లోడ్ చేస్తున్నట్లు విచారణలో తేలింది. సినిమాల ప్రసారంతో పాటు బెట్టింగ్ అప్లికేషన్లు, గేమింగ్ యాప్‌లు, మ్యాట్రిమోనీ సైట్ల ప్రకటనలను ప్రోత్సహిస్తూ అతను సుమారు రూ.100 కోట్ల వరకు ఆదాయం సంపాదించినట్లు అధికారులు గుర్తించారు. వీటిలో రూ.30 కోట్ల వరకు నిర్దిష్ట లావాదేవీల జాడను పోలీసులు కనుగొన్నారు. వెబ్‌సైట్‌ను ఓపెన్ చేసిన ప్రతిసారి 15కి పైగా ప్రకటనలు ఆటోమేటిక్‌గా కనిపించే విధంగా రవి డిజైన్ చేశాడని విచారణలో బయటపడింది. బెట్టింగ్, మ్యాట్రిమోనీ, గేమింగ్ యాప్‌లకు పెద్ద ఎత్తున వ్యూవర్‌షిప్ వస్తుందని చెప్పి ప్రకటనదారులతో ఒప్పందాలు చేసుకొని భారీగా వసూలు చేసినట్లు అధికారులు తెలిపారు. రవి తన వెబ్‌సైట్‌కు 50 లక్షల వరకు రెగ్యులర్ వ్యూయర్లు ఉన్నారని చెప్పి మరింత ఎక్కువ డబ్బు ఆదాయం చేసేవాడని వివరాలు వెల్లడయ్యాయి. డబ్బు లావాదేవీలను రవి ప్రధానంగా క్రిప్టో కరెన్సీ ద్వారా నిర్వహించేవాడని, ఇంకా కొంత మొత్తాన్ని ఐడిఎఫ్‌సి బ్యాంక్ ద్వారా ఇతర ఖాతాలకు బదిలీ చేసినట్లు కూడా పోలీసులు కనుగొన్నారు. రవిపై మొత్తం ఐదు కేసులు నమోదయ్యాయి కానీ ప్రస్తుతం ఒక కేసులోనే అతనికి రిమాండ్ విధించారని, బెయిల్ పిటీషన్ దాఖలు చేసినట్లు రవి తరఫు న్యాయవాది తెలిపారు. కొత్త సినిమాలను టెలిగ్రాం గ్రూపుల ద్వారా బేరాలు ఆడి కొనుగోలు చేసి, వాటిని హెచ్‌డీ క్వాలిటీకి మార్చి ఐ బొమ్మ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయడం రవి సాధారణ పద్ధతిగా ఉపయోగించేవాడని విచారణలో తెలిసింది. రవి సోదరి మరియు స్నేహితుడు నిఖిల్ గురించి పోలీసులు అదనంగా విచారణ చేస్తుండగా, మరిన్ని వివరాలు బయటకు తేలే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు. అందుకోసం మరోసారి కస్టడీకి ఇవ్వాలని కోర్టులో పిటీషన్ దాఖలు చేయడానికి పోలీసులు సిద్ధమవుతున్నారు.

# ఉద్యోగ, ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

**- టి ఆర్ టి ఎఫ్ 80 వసంతాల విద్యాసదస్సును విజయవంతం చేయాలి**
**- తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్**




**మేకార్తి దినపత్రిక నవంబర్ 25 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**

ఉద్యోగ ఉపాధ్యాయుల దీర్ఘకాలిక పెండింగ్ సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపుతాయని ఆశిస్తున్నామని అలా కాని పక్షంలో పోరాటాలకు సిద్ధంగా ఉండాలని టీఆర్టీఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు కృష్ణ ప్రసాద్ గౌడ్ ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. నేడు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోనీ జెడ్ పి హెచ్ ఎస్ ఎల్లారెడ్డిపేట ఉన్నత పాఠశాలలో టిటి ఆర్ టి ఎఫ్ 80 వసంతాల విద్యాసదస్సు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ... ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ ఉత్తీర్ణత నిబంధనను సవరించడానికి అందుకుగాను ఏన్సిటీఈ నిబంధనలను సవరించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని, టెట్ అంశంపై ఇప్పటికే టిఆర్టిఎఫ్ సంఘు పక్షాన సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేశామని పేర్కొన్నారు. టిఆర్టిఎఫ్ సంఘం జాతీయ స్థాయిలో కూడా ఐఫియా ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేశామని, డిసెంబర్ 11న న్యూఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నా చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ లోపునే కేంద్ర ప్రభుత్వం నుండి సానుకూల స్పందన వస్తుందని ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. 1944 లో ఉమ్మడి రాష్ట్రంలో ఏ పి టి ఎఫ్ గా స్థాపించబడి, రాష్ట్ర అవతరణ అనంతరం టిఆర్టిఎఫ్ గా గుర్తింపు పొందిన, సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ శాశ్వత సభ్యత్వ సంఘంగా ఉపాధ్యాయ, విద్యారంగసేవలో ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు, సమస్యల పరిష్కారాలు, జీవోలు సాధించిన సంఘంగా 80 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న శుభసందర్భంగా 80 వసంతాల అభ్యుదయోత్సవం పేరిట డిసెంబర్ 21 వ తేదీన హైదరాబాద్ లో రాష్ట్ర స్థాయి విద్యాసదస్సును ఘనంగా నిర్వహించనున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరై సదస్సును విజయవంతం చేయాలని కోరారు. జిల్లాలో ఉపాధ్యాయుల సంక్షేమానికి, సమస్యల పరిష్కారానికి, టీఆర్టీఎఫ్ సంఘ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్టిఎఫ్ జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షుడు గుగులోతు రమేష్ నాయక్, ప్రధాన కార్యదర్శి పులి ప్రవీణ్ కుమార్, కొనరావుపేట మండల అధ్యక్షుడు విష్ణు, ప్రధానోపాధ్యాయులు మనోహరాచారి, ఉపాధ్యాయులు మల్లారెడ్డి, రాజు, రవీందర్, దేవదాస్, తుకారం, దాసరి శ్రీధర్, చిరంజీవి, రాజలింగం, రెడ్డి రవి, మిట్టపల్లి లక్ష్మీనారాయణ, తారాచంద్, మిరియం, సువర్ణ వైదేహి,మంజుల, మాలతి,పద్మ ,కవిత, శారద ,జ్యోతి, అనూష, రాణి, ఉమారాణి, శ్రీకాంత్ ప్రశాంత్, రాజేష్ , రమేష్, శ్రీధర్ చంద్రశేఖర్, శ్రీనివాస్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా మద్యం షాపులు ఏర్పాటు చేస్తే ఊరుకోం...

**మేకార్తి దినపత్రిక నవంబర్ 25 సిద్దిపేట మండల రిపోర్టర్ పోతుల రంజిత్ కుమార్**



నూతన మద్యం దుకాణాలు నిబంధనల మేరకు నిర్వహించాలని సిద్దిపేట బీజేపీ పట్టణ శాఖ అధ్వర్యంలో బిజెపి పార్టీ ఒకటవ మరియు రెండవ పట్టణ అధ్యక్షులతో కలిసి ఎక్సైజ్ సీఐ గారికి మెమోరెండం ఇస్తూ, గుడి బడి మరియు మహనీయుల విగ్రహాల వద్ద అదేవిధంగా మహిళలకు ఇబ్బంది కలిగే ప్రదేశంలో నెలకొల్పితే భారతీయ జనత పార్టీ తరుపున పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు,ఆందోళనలు, ధర్నాలు నిర్వహిస్తామని తెలుపడం జరిగింది.

# మహిళల భద్రతకు కొత్త హెల్ప్‌లైన్ నంబర్ '14490' ప్రారంభం

**మేకార్తి దినపత్రిక నవంబర్ 25 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**




దేశంలో మహిళలపై పెరుగుతున్న వేధింపులు,అఘాయిత్యాలను దృష్టిలో ఉంచుకొని జాతీయ మహిళా కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. మహిళల భద్రత కోసం 24 గంటలు అందుబాటులో ఉండే కొత్త హెల్ప్‌లైన్ నంబర్ 14490ను ప్రారంభించింది. హింస,వేధింపులు,ఇబ్బందులు ఎదుర్కొంటున్న మహిళలు వెంటనే ఈ నంబర్‌కు కాల్ చేసి సహాయం పొందవచ్చు.న్యూఢిల్లీలోని కార్యాలయం నుండి పనిచేసే ఈ హెల్ప్‌లైన్,బాధిత మహిళలను పోలీసు,ఆసుపత్రులు,న్యాయ అధికారులు వంటి సంబంధిత అధికారులతో అనుసంధానిస్తుంది.

# తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ గోల్డ్ కప్ కు సెలక్షన్స్

**మేకార్తి దినపత్రిక నవంబర్ 24 సిద్దిపేట మండల రిపోర్టర్ రంజిత్ కుమార్**




సిద్దిపేట : తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న తెలంగాణ గోల్డ్ కప్ 2025 %-% టీ20 టోర్నమెంట్ కోసం సిద్దిపేట జిల్లా కేంద్రం మరియు గజ్వేల్ పట్టణం లో క్రికెట్ జట్టు ఎంపికలు జరుగుతున్నట్లు తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ సిద్దిపేట జిల్లా కన్వీనర్ చెంది రెడ్డి నరేందర్ రెడ్డి మరియు కోర్డినేటర్ హరి తెలిపారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "మన తెలంగాణలో ఉన్న నిజమైన ప్రతిభను వెలుగులోకి తీసుకొచ్చేందుకు, డీసెరవింగ్ ప్లేయర్స్ కి అవకాశం ఇవ్వేందుకు ఈ గోల్డ్ కప్‌ను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నాం. ప్రతిభ ఉన్న ప్రతి క్రీడాకారులు సెలక్షన్లలో పాల్గొనాలి. ఎంపికలు పూర్తిగా మెరిట్ ఆధారంగా, పారదర్శకంగా జరుగుతాయి," అని అన్నారు."తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ రాష్ట్రాన్ని ఐదు జోన్లుగా విభజించి లీగ్ మ్యాచ్‌లు నిర్వహిస్తోంది. సిద్దిపేట జిల్లా తరఫున జట్టును ఈ సెలక్షన్స్ ఆధారంగా సిద్ధం చేస్తున్నాం. ఈ యొక్క టోర్నమెంట్ సిద్దిపేట జిల్లా కేంద్రం మరియు గజ్వేల్ వేదిక గా జరుగుతుందిటోర్నమెంట్ ఫైనల్స్ హైదరాబాదులో నిర్వహించబడతాయి," అని తెలిపారు."26వ తేదీ బుధవారం ఉదయం 10:00 గంటలకు సిద్దిపేట జిల్లా కేంద్రం లోని మిని స్టేడియం మరియు గజ్వేల్ పట్టణం లోని లోక్లాక్ గ్రౌండ్ లో జరుగుతుంది.ఈ యొక్క సెలక్షన్స్ ఓపెన్ టూ అల్ అన్ని ఏజ్ గ్రూప్ ల ఆదరంగా సెలక్షన్ జరుగుతుంది.కావున ఈ సెలక్షన్ లో పాల్గొనే క్రీడాకారులు ఆధార్ కార్డు, వైట్ డ్రెస్, సొంత క్రికెట్ కిట్ తో రాగలరు.ఈ కార్యక్రమం లో మైలారం బాలరాజ్,ఉమాపతి, బోనాల శ్రీనివాస్ పాల్గొన్నారు అదనపు వివరాల కోసం హరి:o917780596892 మైలారం బాలరాజ్:9704626760 బోనాల శ్రీనివాస్:9030078997 ఉమాపతి:o918919641716 ఈ నంబర్లకు క్రీడాకారులు సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.

# నాలుగు మండలాలకు వడ్డీలేని రుణాలు పంపిణీ.

**మేకార్తి దినపత్రిక నవంబర్ 25 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



తెలంగాణ ప్రభుత్వం మహిళ ఉన్నతి తెలంగాణ ప్రగతి భాగంగా ముత్యాల రైతు వేదికలో సిద్దిపేట జిల్లాలోని చేర్యాల మద్దూర్ దూళిమిట్ట కొమురవెల్లి నాలుగు మండలాలకు స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు సిద్దిపేట కలెక్టర్ కె. హైమావతి, జనగామ ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. జనగామ నియోజకవర్గం సంబంధించి సిద్దిపేట జిల్లాలోని చేర్యాల, మద్దూరు , దూలిమిట్ట, కొమురవెల్లి మండలాల్లోని 1541 సంఘాలకు రుణాలను మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్యాల తాహసిల్దార్ దిలీప్ నాయక్, ఏ పి ఎం లు, మండల సమఖ్య అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# గదుల కొరతతో విద్యకు ఆటంకం.





**- పాఠశాలలోనే రహదారి ఏర్పాటు ఘోరం.**
**- వంటగది లేక ఆరుబయట చెట్లకిందనే వంట ఏర్పాటు.**
**- అంగన్వాడి, ప్రైమరీ స్కూల్, హై స్కూల్ ఒకే చోట.**
**- తప్పని తిప్పలుగా మారిన విద్యార్థుల బోధన.**
**- కాంపౌండ్ వాల్ లేక ఇక్కట్లు.**
**- బాత్ రూమ్ లేక ఆరుబయటకు వెళ్తున్న విద్యార్థులు.**
**- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఊరు బయటకు తరలించాలి.**
**- సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాం.**
**- ఎన్ హెచ్ పి ఎస్ జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్.**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 25 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**

కె.టి.దొడ్డి మండలంలోని ఇర్కిచేడు గ్రామంలో విద్యార్థులు చదివే పాఠశాలలో గదుల కొరతతో విద్యార్థుల బోధనకు తీవ్ర ఆటంకాలు ఎదురవుతున్నాయని, పాఠశాల అధికారులు పాలకుల నిర్లక్ష్యంతో సమస్యలు తిష్ట వేశాయని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాలను ఆయన సందర్శించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులను సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.విద్యార్థుల భవిష్యత్తు కోసం విద్య ముఖ్యమని, అలాంటి విద్య కోసం విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థులు ఎన్నో రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పాఠశాలలో అనేక రకాల సమస్యలు తిష్ట వేశారని తెలిపారు. పదవ తరగతి వరకు కొనసాగుతున్న పాఠశాలలో గదుల కొరత తీవ్రతరంగా ఉండడంతో విద్యార్థుల ఒకే చోట ముడిపడడం చాలా కష్టతరమైందని, గ్రామంలో అనుకూలంగా ఉన్న ప్రభుత్వ స్థలానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఊరు బయటకు తరలించాలని డిమాండ్ చేశారు. ప్రైమరీ స్కూల్, అంగన్వాడి పాఠశాలలు కూడా మూడు ఒకేచోట ముడి పడడంతో పాఠశాల ఇరుకునకు గురైందని, విద్యార్థుల ప్రామాణికాన్ని బట్టి, తరగతి గదులను పెంచుటకు అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థినీలకు బాత్రూం లేక మూత్ర విసర్జనకు బహిర్భూమికి వెళ్లాల్సిన దుస్థితి నెలకొందని, వెంటనే బాత్రూం లను నిర్మించాలని కోరారు. పాఠశాల చుట్టూ కాంపౌండ్ వాల్ లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, పాఠశాల ఆవరాన్నే రహదారిగా ఏర్పాటు చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు.వంట గదులు లేక చెట్ల కింద ఆరుబయట వంట వార్పు చేయడం ద్వారా వర్షాకాల సమయంలో కష్టతరమైన పనిగా మారిందన్నారు. కావున వెంటనే గదుల కొరతను తీర్చి పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రామంలో రాజకీయ నాయకులు కక్షపూరితంగా పాఠశాల విద్య,అభివృద్ధిపై రాజకీయం చేస్తున్నారని, అలాంటివి అలాంటి దురాలవాటును మానుకోవాలని హెచ్చరించారు. అంగన్వాడి ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమస్యల పరిష్కారం కోసం నడిగడ్డ హక్కుల పోరాట సమితి తరపున పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా నాయకులు వెంకట్రాములు, మండల నాయకులు సుభాష్, విజయ్, గొర్ల తిమ్మప్ప, రమేష్,సుదర్శన్,గ్రామ నాయకులు జయప్ప, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వేదం పాఠశాల లో ఘనంగా మాక్ ఎన్నికలు.

**మేకార్తి దినపత్రిక .బోథ్ మండల్ ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 25**




బోద్ మండల్నానిక వేదం పాఠశాలలో ఘనంగా ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థులకు ఓటింగ్ గురించి మాక్ ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల్లో భాగంగా ప్రధాన బాలిక ప్రధాన బాలుడు క్రీడా కార్యదర్శి మరియు సాంస్కృతిక కార్యదర్శి పదవులకు కొందరు విద్యార్థులు నామినేషన్ వేశారు. అందులో అర్హత గల విద్యార్థులు పోటీ చేయడం జరిగింది. పోటీ చేసిన అభ్యర్థులను ఎన్నుకోవడానికి వారికి చిహ్నాలు కేటాయించారు.పోటీ చేసే విద్యార్థులు తరగతుల గుండా రెండు రోజులు తమకు ఓటు వేయాలని ప్రచారం చేశారు. విద్యార్థులు ఓటరు జాబితాలో నమోదు చేసుకున్నారు. మరియు బ్యాలెట్ బాక్స్ ను కూడా తయారు చేశారు. ప్రచారం జరిగిన తర్వాత రోజు ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఎన్నికల సరళిని బోథ్ ఎస్సై సాయి ప్రారంభించి తమ ఓటును వినియోగించుకున్నారు. తర్వాత విద్యార్థులు తమ తమ గుర్తింపు కార్డులను చూపిస్తూ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికలు ముగిసిన తర్వాత ఓట్లు లెక్కించి విజేతలను ప్రకటించడం జరిగింది. పాఠశాల ప్రధాన బాలిక హరిణి , ప్రధాన బాలుడుగా బద్రీనాథ్, క్రీడా కార్యదర్శిగా సంజన, మరియు సంస్కృతిక కార్యదర్శి గా దివ్య గెలుపొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో రమేష్ విచ్చేసి గెలుపొందిన విద్యార్థులను అభినందించి గెలుపొందిన విద్యార్థులకు విద్యార్థులకు సా ష్ రిబ్బన్ లు ప్రధానం చేశారు . మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పచ్చిపాల సంతోష్ విద్యార్థులకు ఎన్నికల యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు . కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సిఎస్సి సంస్థ హెల్త్ టెస్టులను రద్దు చేయాలి, భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు స్కీం లను ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వాలని జీవో నెంబరు, 12, ను సవరించి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు నుండే సంక్షేమ పథకాలు అందించాలి

**- జిల్లా లేబర్ అధికారి వినతి పత్రం అందజేత**
**- జిల్లా సిఐటియు భవననిర్మాణరంగం డిమాండ్**

మేకార్తి దినపత్రిక, నవంబర్ 25, సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ముందు తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘాల జాయింట్,యాక్షన్ కమిటీ పిలుపుమేరకు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న ప్రమాద మరణానికి రూ. 10 లక్షలు, సహజ మరణానికి 2,లక్షలకు పెంచుతూ శాశ్వత, పాక్షిక అంగవైకల్యం ఈ నాలుగు స్కీం లను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 12, జూలై తేదీ, 22/7/2025, విడుదల చేసింది. జీవో విడుదల చేసిన రెండు రోజులకే ప్రైవేటు బీమా కంపెనీలైన క్రెడిట్ యాక్సిస్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీకి 250 కోట్లు, ఏర్గో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీకి 94 కోట్లు, ట్రయిల్,బ్లేజర్ అనే బ్రోకర్ సంస్థ ద్వారా 346 కోట్లు ప్రైవేట్ బీమా కంపెనీలకు అక్రమంగా బదిలీ చేశారు. 1996 భవన నిర్మాణ కార్మికుల కేంద్రం చట్టం నిబంధనలకు విరుద్ధంగా ఇవ్వడం అనేది సిఐటియు దుర్మార్గ చర్యగ భావిస్తుంది. కార్మికులకు అవసరం లేని సిఎస్సి సంస్థ హెల్త్ టెస్టులు పేరున బోర్డు నిధులను దుబారా చేస్తున్నారు. తక్షణమే సిఎస్సి హెల్త్ టెస్టులను రద్దుచేసి కార్మికులకు హెల్త్ కార్డులు ఇవ్వాలి. కావున ప్రభుత్వం వెంటనే జీవో నెంబర్ 12 ను సవరించి ఇన్సూరెన్స్ కంపెనీలకు కాకుండా ప్రభుత్వమే వెల్ఫేర్ బోర్డు ద్వారా కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలి. అక్రమంగా బీమా కంపెనీలకు ఇచ్చిన 346 కోట్లు బోర్డులో జమ చేయాలి. పెండింగ్ లో ఉన్న క్లెయిమ్స్ కు నిధులు వెంటనే విడుదల చేయాలి. రెన్యూవల్ కానీ 13 లక్షల మంది కార్మికులకు బోర్డు కార్డులను యుద్ధ ప్రాతిపదికన రెన్యువల్ చేయాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాం.



**డిమాండ్స్**

1, జీవో నెంబర్ 12 సవరించి వెల్ఫేర్ బోర్డు ద్వారానే కార్మికులకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించాలి.
2, సహజ మరణానికి నష్టపరిహారం 2 లక్షల నుండి 5 లక్షల పెంచాలి.
3, అక్రమంగా వెల్ఫేర్ బోర్డు నిధులు 346 కోట్లు ప్రైవేటు భీమా కంపెనీలకు ఇచ్చిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి.
4, వెల్ఫేర్ బోర్డు పెండింగ్ క్లెయిమ్స్,వెంటనే నిధులు విడుదల చేయాలి.5, 60 సంవత్సరాలు పైబడిన కార్మికులకు పెన్షన్, పిల్లల చదువులకు స్కాలర్షిప్లు, గృహవసతి, అడ్డాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి.
6, వెల్ఫర్ బోర్డు అడ్వైజర్ కమిటీ వెంటనే నియమించాలి..
7, 2009 నుండి రెన్యువల్ కానీ 12 లక్షలు పైగా ఉన్న లేబర్ కార్డులను యుద్ధ ప్రాతిపదికన వెంటనే రెన్యువల్ చేయాలి.

# దాబాడీ గ్రామంలో పర్యటించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**- గ్రామ అభివృద్ధి నా బాధ్యత**
**- గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణానికి రూ. 2 కోట్ల 50 లక్షలు మంజూరు**



మేకార్తి దినపత్రిక నవంబర్ 25 అదిలాబాద్ జిల్లా ప్రతినిధి

అదిలాబాద్ జిల్లా బజార్ హాత్నూర్ మండల్ మారుమూల గ్రామమైన దాబాడీ గ్రామాన్ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సందర్శించారు. గ్రామంలో గలా హనుమాన్ ఆలయాన్ని దర్శించుకొని గ్రామస్తులతో మాట్లాడారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ని గ్రామస్తులు సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న ఇండ్ల సమస్య, డ్రైనేజి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. గ్రామానికి అతిపెద్ద సమస్య రోడ్డు అని తనను సంప్రదించినప్పుడు గ్రామానికి తాత్కాలిక రోడ్డు కొరకు రూ. 10 లక్షలు మంజూరు చేసి రోడ్డు పనులు పూర్తి చేయించడం జరిగిందన్నారు. అదేవిధంగా గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ. 10 లక్షలు మంజూరు చేస్తానని హామీ. గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణానికి రూ. 2 కోట్ల 50 లక్షలు మంజూరు చేయించడం జరిగిందన్నారు. వీరితో పాటు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ మహిళ శక్తి చీరలు పంపిణీ

మేకార్తి దినపత్రిక, నవంబర్ 25, సిరిసిల్ల జిల్లా ప్రతినిధి




రాజన్న సిరిసిల్ల జిల్లా నీలోజిపల్లి గ్రామంలో ఇందిరమ్మ మహిళ శక్తి చీరలను నీలోజిపల్లి ఆధ్వర్యంలో మహిళ సంఘ భవనము పంపిణీ చేశారు. మహిళా సంఘం మాట్లాడుతూ ముందుగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మంత్రివర్గానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పం లక్ష్యం ఒక్కటే నాడు ఈ దేశానికి ప్రధానమంత్రిగా పనులు నిర్వహించినటువంటి ఇందిరాగాంధీ ఒక భారతదేశ ఉక్కు మహిళగా సాక్షాత్తు పార్లమెంట్లో ప్రతిపక్ష నాయకుడు ఆనాడు స్వర్గీయ వాజిపెయి ద్వారా దుర్గామాతగా పేరు గడిచినటువంటి ఇందిరా గాంధీ ఏ విధంగా మైనటువంటి ధైర్యసహాల సాహసాలతోటి అదేవిధంగా ధైర్యవనితగా ఏదైతే పేరు గదివారో దేశంలోని రాష్ట్రం నుండి ప్రతి మహిళ ఇందిరాగాంధీ ని ఆదర్శంగా తీసుకొని వారు కూడా వారు స్వయం సహాయక సంఘాలు గాని ఏదైనా వృత్తిని కూడా వారు ధైర్యవంతంగా ముందుకు వెళ్లాలని తెలిపారు మా ప్రభుత్వం ప్రతి ఒక్క హామీని తూచా తప్పకుండా అమలు చేస్తుంది. ఇంతకు ముందు చెప్పినట్టుగానే తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ముఖ్యంగా మహిళా సోదరీమణులందరికీ కూడా ఉచిత బస్ ప్రయాణం అయితేనేమి అదే విధంగా 200 యూనిట్ల వరకు కరెంటు ఉచితంగా అయితే మీ ప్రతి ఒక్క పేదవాడు సన్నబియ్యం తినాలని ఆలోచన కొద్ది సన్నబియ్యం కల్పించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఎన్నడూ లేని విధంగా వడ్డీ లేని రుణాలు అందించడం జరిగింది గతంలో వాళ్లకు చెల్లించవలసిన వడ్డీలు కూడా ఇవ్వడం జరిగింది.మహిళా సంఘాల వారిని కోటి మంది మహిళలు కోటీశ్వరులు చేయాలని సంకల్పంతో ముందుకు వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర మహిళలు అందరు కృతజ్ఞతలు తెలుపుతున్నామని మహిళ సమైక్య సంఘం అధ్యక్షులు చాలా చక్కగా పనిచేస్తూ ప్రతి మహిళలకు చీరలు అందించే విధంగా ముందుకు వెళు తున్నందుకు మా పార్టీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో మహిళ సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# 3,61,00,000 మహిళల. సంఘాలకు చెక్కులు అందజేత

**- ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు. జిల్లా కలెక్టర్ కె. హైమావతి**

మేకార్తి దినపత్రిక నవంబర్25 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



మహిళా ఉన్నతి – తెలంగాణ ప్రగతి దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలను అందిస్తోంది. ఇందులో భాగంగా మంగళవారం సిద్దిపేట ఐడిఓసి సమావేశ మందిరంలో సిద్దిపేట నియోజక వర్గంలోని 3129 మహిళా సంఘాలకు 3,61,00,000 చెక్కును సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు, జిల్లా కలెక్టర్ కె. హైమావతి లు మహిళలకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరిష్ రావు మాట్లాడుతూ, మహిళకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని, ఇప్పటికే రుణాలకు తీసుకున్న మహిళలు అ రుణానికి వడ్డీ కట్టినట్లయితే ఈ చెక్కు జమైన తర్వాత తిరిగి ఆ మహిళా సభ్యులకు చెల్లించాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కె. హైమావతి మాట్లాడుతూ, ఎక్కడైనా పండుగ వాతావరణం నెలకొందంటె అది మహిళలతోనే సాధ్యమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నఅభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను జిల్లాలో విజయవంతంగా అమలు చేస్తున్నామని. ఇప్పటికే జిల్లాలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం నిర్వహించడం జరిగిందని, ఇప్పుడు వడ్డీ లేని రుణాలను అందించడం జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ 2023 నుండి ఆగస్ట్ 2024 వరకు 15,310 మంది మహిళా సంఘాలకు 28.97 లక్షల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయడం జరిగిందని, సెప్టెంబర్ 2024 నుండి జనవరి 2025 వరకు 14262 మంది స్వయం సహాయక సంఘాలకు 15 కోట్ల58 లక్షలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. రూరల్ ఏరియాలోని 199624 మంది మహిళలకు ఇందిరా మహిళా శక్తి లో భాగంగా ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడం జరిగిందని. జిల్లాలో ఈ సంవత్సరం 26,721 రేషన్ కార్డులు దినిలో 74,386 సభ్యులకు ప్రతినెల 446 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, 12500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, ఇందులో 9,090 ఇండ్లు వివిధ దశలో ఉన్నాయని తెలిపారు. ఇళ్లు కట్టుకోలేని వారికి మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణాలను ఇప్పించి వారికి సొంతింటి కలను సాకారం చేయడంలో భాగస్వాములను చేస్తున్నారని అన్నారు. మహలక్ష్మి గ్యాస్ సిలందర్ పథకం క్రింద 1,79,791 మందికి సబ్సిడి అందిచడం జరుగుతుందని, గృహ జ్యోతి పథకం ద్వారా ప్రతి నెల 200 యూనిట్ల చొప్పున 2,06,000 మందికి లబ్ధి చేకూరుతుందని, ఈ సంవత్సరం 3,20,379 మందికి రైతు బరోసా ద్వారా 355 కోట్లు పంపిణీ చేశామని తెలిపారు. హుస్నాబాద్ మండలం మహ్మద్ పూర్ గ్రామంలో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు కొరకు రాష్ట్ర ప్రభుత్వం 30 లక్షలను డిపాజిట్ చేసిందని. మరియు జిల్లాలోని అన్ని మండలాల్లో మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీకి అద్దే బస్సులు ఇవ్వడం జరుగుతుందని రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పోన్నం ప్రబాకర్ హామీ ఇచ్చారని తెలిపారు. మహిళలు ఎవరిపై ఆధారపడకూడదని, స్వయం సమృద్ధితో ఉన్నతంగా ఎదగాలని, పారిశ్రామిక వేత్తలుగా ఎదగడానికి సహాకారం అందించడం జరుగుతుందని, ఔత్సాహికులైన మహిళలకు ఆర్థిక తోడ్పాటుకు శిక్షణను ఇప్పించడం జరుగుతుందని అన్నారు. గోడౌన్ లు కట్టుకోవడనికి స్థలం గుర్తించడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఆర్డీఓ సదానందం, అడిషనల్ డిఆర్డిఓ, ఫాక్స్ చైర్మన్, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# రైతులు ఆయిల్ పామ్ సాగు పై దృష్టి సారించాలి

**- అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**
**- భూ భారతి దరఖాస్తులపై సమీక్ష**
**- కొనుగోలు కేంద్రాల్లో పరిశీలన**



మేకార్తి దినపత్రిక, నవంబర్ 25, సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

రైతులు ఆయిల్ పామ్ పంట సాగు పై దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సూచించారు. బోయినపల్లి తహసీల్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా భూ భారతిలో భాగంగా ఎన్ని దరఖాస్తులు వచ్చాయో ఆరా తీశారు.అనంతరం స్తంభంపల్లి, అనంతపల్లి, కోరెం, తడగొండ, బోయినపల్లి, కొదురుపాక, మాన్వాడ, ఇల్లంతకుంట మండలం పొత్తూర్, గాలిపెల్లి, ముస్కానిపేట, అనంతారం, పెద్దలింగాపూర్ లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పరిశీలించి, నిర్వాహకులకు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రైతులు ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని, దానితో ఎన్నో లాభాలు ఉన్నాయని తెలిపారు. సమీపంలోని వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులను సంప్రదించాలని తెలిపారు.

# రాజశేఖర్ కుటుంబాన్ని పరామర్శించిన పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ.

మేకార్తి దినపత్రిక నవంబర్ 25 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

షాద్ నగర్ మండలంలోని ఎల్లంపల్లి గ్రామంలో ఇటీవల కుల హత్యకు గురైనటువంటి ఎర్ర రాజశేఖర్ కుటుంబాన్ని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పరామర్శించారు.ఎర్ర రాజశేఖర్ తమ్ముడు చంద్రశేఖర్ బిసి యాదవ సామాజిక వర్గానికి చెందిన అమ్మాయిని కులాంతర వివాహం చేసుకున్నందుకు కక్షతో ఆ అమ్మాయి తండ్రి ఈ హత్యకు పాల్పడం జరిగింది.కులాంతర వివాహం చేసుకున్న చంద్రశేఖర్ దొరకకపోవడం వలన అతని అన్న ఎర్ర రాజశేఖర్ ను లక్ష్యంగా చేసుకొని దారుణంగా హింసించి అడవి ప్రాంతంలోనే చంపి తగలబెట్టడం జరిగింది.ఈ దారుణమైన హత్య కుల ఉన్మాదంతో, కుల వివక్షతతో జరిగింది.ఈ సంఘటన జరిగిన సమయంలో మంద కృష్ణ మాదిగ ఢిల్లీలో ఉండడంవల్ల బాధిత కుటుంబం వద్దకు రాలేకపోయారు. అందువలన ఢిల్లీ నుండి వచ్చిన మందకృష్ణ మాదిగ ఎర్ర రాజశేఖర్ కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. సంఘటన జరిగిన తీరు మొదల వివరాలను తెలుసుకోవడం జరిగింది.కుటుంబ సభ్యుల సమక్షంలో మరియు మీడియా సమక్షంలో మంద కృష్ణ మాదిగ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తో షాద్ నగర్ ఏసీపి ( పోలీసు శాఖ) తో అలాగే ఆర్డీవో తో ఫోన్ లో మాట్లాడి




కుటుంబానికి చట్టపరంగా రావలసిన అన్ని రకాల సదుపాయాలను అందించాలని ఎక్స్ గ్రెషియా వచ్చేలా చూడాలని భూమితో పాటు కుటుంబ సభ్యులకు ఉద్యోగం వచ్చేలా చూడాలని ముఖ్యంగా నిందితులకు బెయిల్ రాకుండా చూడాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. దీనిపై అధికారులు సానుకూలంగా స్పందించారు. వీలైనంత త్వరలో అన్ని రకాల ఏర్పాటు చేసి కుటుంబాన్ని ఆదుకుంటామని తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



మేకార్తి దినపత్రిక నవంబర్ 25 ఆదిలాబాద్ జిల్లా.ప్రతినిధి

నేరడిగొండ మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో భీంపూర్ మండలంలోని పిప్పల్ కోటి గ్రామానికి చెందిన బురుగుల. శ్రీకాంత్ కి చెందిన రూ.1,07,500 ఒక లక్ష ఏడు వేల ఐదు వందల రూపాయలు మంజూరైన చెక్కును లబ్ధిదారునికి అందించారు. కార్యక్రమంలో బోథ్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఆడే వసంత్ రావు,బోథ్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ అబ్రార్, భీంపూర్ మండల సీనియర్ నాయకులు దాసరి రమేష్,ఇచ్చోడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కళ్ళెం నారాయణ రెడ్డి,నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి,నారాయణ, షేక్ అలీ, నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షుడు ముస్తఫా,యండి సద్దాం, గజ్జెల అశోక్ తదితరులు ఉన్నారు.

# మహిళలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలి





**- ప్రజా సంక్షేమానికి పథకాల అమలు**
**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**
**- వేములవాడ, సిరిసిల్లలో రూ. 8 కోట్ల 12 లక్షల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**మేకార్తి దినపత్రిక, వేములవాడ/నవంబర్ - 25 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**

మహిళలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపు ఇచ్చారు. ఇందిరా మహిళా శక్తి కింద 8871 ఎస్ హెచ్ జీలకు రూ.8 కోట్ల 12 లక్షల చెక్కులను వేములవాడ పట్టణంలోని ఫంక్షన్ హాల్, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. ఇందిరా మహిళా శక్తి కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని వివరించారు. ఇప్పటి వరకు మూడు విడతల్లో ఎస్ హెచ్ జీలకు వడ్డీ రుణాలు పంపిణీ చేశామని తెలిపారు.జిల్లాలోని స్వయం సహాయక మహిళా సంఘాలు 8871 (ఎస్ హెచ్ జీ)లకు దాదాపు రూ.8 కోట్ల 12 లక్షలు లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ అయ్యాయని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వం మొదటి విడతలో 7802 ఎస్ హెచ్ జీ లకు రూ. 7 కోట్ల 40 లక్షలు, రెండో విడతలో 8552 ఎస్ హెచ్ జీ లకు రూ. 11 కోట్ల 78 లక్షల వడ్డీలేని రుణాలు పంపిణీ చేసిందని గుర్తు చేశారు.

**ఇందిరమ్మ ఇండ్లకు రూ. 100 కోట్ల చెల్లింపులు**

జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇప్పటిదాకా రూ. 100 కోట్ల 10 లక్షల ఆర్థిక సహాయం రాష్ట్ర ప్రభుత్వం చేసిందని వెల్లడించారు. మహిళా ఉన్నతి - తెలంగాణ ప్రగతిలి కింద ఇందిరా మహిళా శక్తి చీరలు జిల్లాలో ఇప్పటి దాకా 1,14,000 చీరలు పంపిణీ చేశామని తెలిపారు. మిగతా మహిళలకు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. జిల్లాలో కొత్త రేషన్ కార్డులు జారీ చేసి, వారి కుటుంబ సభ్యుల పేర్లను చేర్చామని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పేద ప్రజలకు రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయాలని ప్రజాప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఈ పథకంలో భాగంగా 2025 ఏప్రిల్ నెల నుంచి జిల్లాలోని 1 లక్షా 94 వేల మంది లబ్ధిదారులకు ప్రతినెలా 3 వేల 696 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేయడం చేస్తున్నామని వెల్లడించారు.

అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యుత్ కింద 200 యూనిట్ల అందిస్తుండగా, జిల్లాలో ఇప్పటిదాకా మొత్తం 20 లక్షల 59 వేల 816 బిల్లులు జారీ చేసి, రూ. 84 కోట్ల 80 లక్షల బిల్లులు మాఫీ చేశామని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన రెండవ రోజు నుండే రాష్ట్రంలోని మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించేందుకు మహాలక్ష్మి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, జిల్లాలో 3 కోట్ల 42 లక్షల జీరో టికెట్లపై మహిళలు ప్రయాణం చేయగా 131 కోట్ల 83 లక్షల రూపాయలు మహిళలకు ఆదా అయిందని విప్ వెల్లడించారు.వేములవాడ శ్రీ రాజేశ్వరస్వామి ఆలయ విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. రూ. 150 కోట్లతో ఆలయ విస్తరణ పనులు మొదలు పెట్టామని, జిల్లాలో దాదాపు రూ. 700 కోట్లకు పైగా నిధులతో సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు శంకుస్థాపన చేశారని వెల్లడించారు. మూలవాగు పై బ్రిడ్జి, ఆలయం నుంచి రోడ్డు విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. భీమేశ్వర ఆలయంలో భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయిస్తున్నామని విప్ పేర్కొన్నారు.మహిళల ఆర్థిక ప్రగతితో.మహిళల ఆర్థిక ఉన్నతితో రాష్ట్ర ప్రగతి సాధ్యమనే ఉద్దేశ్యంతో ప్రతి ప్రభుత్వ పథకంలో వారిని భాగస్వామ్యులను రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన, మరమ్మత్తుల పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కింద మహిళా సంఘాలకు అందించామని, ఇందిరమ్మ ఇండ్లు మహిళల పేరిట ఇస్తుందని, కొనుగోలు కేంద్రాలు, ఇతర వ్యాపారాలకు అవకాశం కల్పించిందని తెలిపారు.ఎస్ హెచ్ జీ ల్లో ప్రస్తుతం 18- 59 ఏండ్ల వారికి అవకాశం ఉందని, ప్రభుత్వం ఇప్పుడు 15-18 ఏండ్ల కిశోర బాలికలకు, 60 ఏండ్ల వయసు పైబడిన వారికి కూడా సంఘాలు ఏర్పాటు చేసే అవకాశం కల్పించిందని తెలిపారు. సంఘాల్లోని మహిళలకు రుణ బీమా, ప్రమాద బీమా అమలు చేస్తుందని, ఇప్పటిదాకా 112 మందికి రూ. రెండు లక్షల వరకు రుణ బీమా, ఐదుగురికి రూ. 10 లక్షల చొప్పున ప్రమాద బీమా మంజూరు చేసిందని వెల్లడించారు. జిల్లాలో కొత్తగా 5560 మంది ఎస్ హెచ్ జీల్లో చేరారని తెలిపారు. మహిళలు ఆర్థికంగా వృద్ధి చెంది ఉన్నత స్థానాలకు ఎదగాలని, మిగతా వారికి ఆదర్శంగా నిలవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ వివరించారు.కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్లు స్వరూపారెడ్డి, విజయ, సాబేర బేగం, రాణి, చైర్మెన్ రాములు నాయక్, తిరుపతి, రాజు, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, ఆర్డీఓ రాధాభాయ్, డీఆర్డీఓ శేషాద్రి, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య పవిత్ర భూమిపై

**మేకార్తి దినపత్రిక,**




ఒక చారిత్రాత్మక క్షణం నమోదవుతోంది, దీనిని లక్షలాది మంది రామ భక్తులు శతాబ్దాలుగా చూడటానికి ఎదురుచూస్తున్నారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ శ్రీ రామ జన్మభూమి ఆలయంలో జెండాను ఎగురవేస్తారు. ఈ జెండా వేల సంవత్సరాల పోరాటం, త్యాగం మరియు తపస్సు యొక్క విజయాన్ని సూచిస్తుంది శతాబ్దాల పోరాటం, లెక్కలేనన్ని త్యాగాలు మరియు లక్షలాది మంది భక్తుల అచంచల విశ్వాసం నేడు విజయంగా రూపాంతరం చెందాయి.
ఈ జెండా తరాలు గడిచిన విజయాన్ని సూచిస్తుంది.

# దీపాల కింద కూర్చుని చదువుకున్నా చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా(CJI)

**మేకార్తి దినపత్రిక,**



ఓ చిన్న గ్రామంలో పుట్టి పెరిగిన తాను %జజీ×% అవుతానని ఎప్పుడూ అనుకోలేదని జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. అప్పట్లో న్యాయవ్యవస్థ అంటే ఏంటో కూడా తెలియదని ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. 'మా ఊరికి విద్యుత్ సరఫరా సరిగ్గా ఉండేది కాదు. దీపాల కింద కూర్చుని చదువుకున్నా. లాయర్ ప్రాక్టీస్ మొదలుపెట్టినప్పుడు సీనియర్లు ఎంతో సాయం చేశారు. హైకోర్టుకెళ్లాక 5-6 ఏళ్లలోనే విజయవంతమైన లాయర్ గా పేరు తెచ్చుకున్నా అని చెప్పారు

# ఇకనుండి సుప్రీంకోర్టు నుండి మంచి మంచి తీర్పులు వేలువడతాయి

**- మహిళలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలి**
**- ప్రజా సంక్షేమానికి పథకాల అమలు**
**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 25 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**



వేములవాడ, సిరిసిల్లలో రూ. 8 కోట్ల 12 లక్షల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మహిళలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపు ఇచ్చారు. ఇందిరా మహిళా శక్తి కింద 8871 ఎస్ హెచ్ జీలకు రూ.8 కోట్ల 12 లక్షల చెక్కులను వేములవాడ పట్టణంలోని ఫంక్షన్ హాల్, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి పంపిణీ చేశారు. ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి టౌన్ ప్రెసిడెంట్ గజ్జెల రాజు %వఞ% ఎంపీటీసీ గుండెల్లి శ్రీను %చీూఖ×% సిరిసిల్ల వర్కింగ్ ప్రెసిడెంట్ మీడిదొడ్డి భాను ముస్తాబాద్ మహిళా సంగం మహిళలు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసిన తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం

**మూడు విడతల్లో ఎన్నికలు**

డిసెంబర్ 11వ తేదీన తొలి విడత,
డిసెంబర్ 14వ తేదీన రెండో విడత,
డిసెంబర్ 17వ తేదీన మూడో విడత ఎన్నికలు నిర్వహిస్తామని నోటిఫికేషన్ విడుదల చేసిన ఎన్నికల సంఘం కమిషనర్
మొదటి ఫేజ్ నామినేషన్ నవంబర్ 27వ తేదీ నుండి,
రెండవ ఫేజ్ నామినేషన్ నవంబర్ 30వ తేదీ నుండి,
మూడవ విడత నామినేషన్ డిసెంబర్ 3వ తేదీ నుండి మొదలు

# బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగితే కఠిన చర్యలు తప్పవు:జిల్లా ఎస్పీమహేష్ బి. గితే.

**- గడిచిన సంవత్సర కాలంలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన 3740 మందిపై కేసులు నమోదు.**
**- రోడ్డు ప్రమాదాల నివారణకే డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, మద్యం సేవించి వాహనాలు నడుపుతే జరిమానాలు, జైలు శిక్షలు తప్పవు.**

**మేకార్తి దినపత్రిక, నవంబర్ 25 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**





జిల్లాలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం,మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి చర్యలపై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని,ప్రజాశాంతి భద్రత,రోడ్డు ప్రమాదాల నివారణకు విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే ప్రాంతాలపై నిఘా ఉంచడం జరిగిందని.ఇందులో భాగంగా గడిచిన సంవత్సర కాలంలో 3740 మ%శీ%దిపై పెట్టి కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే ప్రదేశాలపై సమాచారం సేకరిస్తున్నామని దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ముఖ్య%శీ%గా రాత్రి సమయాల్లో లైటింగ్ తక్కువగా ఉండే ప్రాంతాలను గుర్తించి మరింత సమర్థవంతంగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని అన్నారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిని క్రమం తప్పకుండా గుర్తించడంతో పాటుగా పెట్రో కార్స్,బ్లూ కోల్ట్ పోలీస్ సిబ్బంది బహిరంగ ప్రాంతాలలో మద్యం సేవించే ప్రాంతాల్లో నిఘా కఠినతరం చేయడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమాన, జైలు తప్పదు.రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా పరిధిలో ప్రతి రోజుల వాహనాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుదని,గడిచిన ఏడు నెలల్లో జిల్లా వ్యాప్తంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ 10980 మంది పట్టుబడ్డారని, వారికి జరిమానాలు విధించడం జరిగిందని,260 మందికి జైలు శిక్షలు విధించడం జరిగిందన్నారు.మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణమైన వారిపై కేసులు నమోదు చేయడంతో పాటుగా కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని ఆ యొక్క లైసెన్స్ రద్దుకు సంబంధిత రవాణా శాఖ అధికారులకు సిఫారసు చేయడం జరుగుతుందని, జిల్లాలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడంతో పాటుగా,మద్యం సేవించి పట్టుబడిన వారికి కౌన్సెలింగ్ నిర్వహిస్తూ ప్రజలలో అవగాహన కల్పిస్తున్నామన్నారు.

# రాజన్న ఆలయ విస్తరణ పనులు పరిశీలించిన ప్రభుత్వ విప్, ఇంచార్జి కలెక్టర్

**- మూలవాగు పై బ్రిడ్జి నిర్మాణ పనులు, ప్రధాన రహదారి విస్తరణ, డబుల్ బెడ్ రూం నిర్మాణాల పరిశీలన**
**- అధికారులకు సూచనలు**
**- భీమేశ్వర ఆలయంలో పూజలు, కోడె మొక్కులు చెల్లింపు**



**మేకార్తి దినపత్రిక, నవంబర్ 25, సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**

వేములవాడ శ్రీ రాజేశ్వరస్వామి ఆలయ విస్తరణ పనులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి మంగళవారం పరిశీలించారు. ఆలయ దక్షిణ భాగంలో భారీ యంత్రాలతో చేస్తున్న పనులను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అంతకు ముందు వేములవాడ ఆర్టీసీ డిపో సమీపంలోని నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూం ఇండ్లను ప్రభుత్వ విప్, ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. మొత్తం ఎన్ని ఇండ్లు నిర్మిస్తున్నారు? ఎప్పటి వరకు పూర్తి చేస్తారో ఆరా తీశారు. మొత్తం రూ. 5 కోట్ల 61 లక్షల వ్యయంతో 144 ఇండ్లు నిర్మిస్తున్నామని అధికారులు తెలిపారు.అక్కడి నుంచి నేరుగా మూలవాగుపై నిర్మిస్తున్న నూతన బ్రిడ్జి పనులను, వేములవాడ ప్రధాన ఆలయం నుంచి తిప్పాపూర్ బస్ స్టాండ్ వరకు నిర్మిస్తున్న రోడ్డు, డ్రైనేజ్ పనులను పరిశీలించారు.భీమేశ్వర ఆలయంలో భక్తుల కోసం చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. షవర్లు, కళ్యాణకట్ట, క్యూ లైన్లు పరిశీలించి, ఆలయ ఈఓ, ఇంజనీరింగ్ అధికారులకు విప్, ఇంచార్జి కలెక్టర్ సూచనలు చేశారు. భీమేశ్వర ఆలయంలో పూజలు భీమేశ్వర ఆలయంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా విప్, ఇంచార్జి కలెక్టర్ కోడె మొక్కు చెల్లించుకున్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఇంచార్జి కలెక్టర్ ను ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి, ఆశీర్వాదం అందజేశారు.ఈ కార్యక్రమంలో వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, ఆలయ ఈఓ రమాదేవి, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను చైతన్యం చేస్తేనే సమాజంలో మార్పు.

**– ఆందోల్‌లో వడ్డీ లేని రుణాల పంపిణీ.**



మేకార్తి దినపత్రిక నవంబర్ 25
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

ఆందోల్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు వడ్డీ లేని రుణాలను మంగళవారం పంపిణీ చేశారు. మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరై చెక్కులను అందజేశారు. మహిళలను చైతన్యం చేస్తేనే సమాజంలో నిజమైన మార్పు వస్తుంది. మహిళా సాధికారతే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ...అందోల్ నియోజకవర్గంలోని 4039 మహిళా సంఘాలకు రూ.4.52 కోట్లు, జిల్లాలో 15909 సంఘాలకు మొత్తం రూ.18.25 కోట్లు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాలు ఆర్థిక అభివృద్ధికి మార్గదర్శకాలు అవుతున్నాయన్నారు .
పావలా వడ్డీ రుణాలను ప్రవేశపెట్టిన ఘనత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డిదే. 1994లోనే మహిళా సంఘాలను బలోపేతం చేసిన ప్రభుత్వ నాయకత్వం ఆయనదే. కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం కూడా సంఘాలకు మద్దతు ఇచ్చింది. అయితే గత పది సంవత్సరాలుగా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల గురించిన మాటే లేకుండా పోయింది. ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను తిరిగి ఆర్థికంగా బలపరుస్తోంది అని మంత్రి దామోదర్ విమర్శించారు.అభయహస్తం, ఆమ్ ఆద్మీ బీమా, గృహ జ్యోతి, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, సబ్సిడీ గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు క్యాంటీన్లు పెట్రోల్ పంపుల కేటాయింపు, సన్న బియ్యం, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గ్రూపులకు భాగస్వామ్యం ప్రజా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలని ఆయన గుర్తుచేశారు.ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలు ఇందిరమ్మను అత్యధిక మెజార్టీతో ఎన్నుకున్న విషయాన్ని ప్రస్తావిస్తూ, ఇందిరమ్మ ఉక్కు మహిళ. బ్యాంకులను జాతీయాకరించిన ఘనత ఆమెదే. భూమిలేని పేదలకు భూములు కేటాయించి వారి జీవితాల్లో వెలుగులు నింపింది కూడా ఇందిరమ్మే అని మంత్రి తెలిపారు.సింగూరు ప్రాజెక్టును టూరిజం హబ్‌గా అభివృద్ధి చేస్తుండటం, సుల్తాన్‌పూర్‌లో జేఎన్టీయూ, నర్సింగ్, పాలిటెక్నిక్, మోడల్ కాలేజీల ఏర్పాటు, గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లు, ప్రభుత్వ ఆస్పత్రుల అప్‌గ్రేడేషన్ ప్రాధాన్యతతో కొనసాగుతున్నాయని వివరించారు.మహిళలు బాధ్యత, నిబద్ధత, కుటుంబాలను నిలబెట్టే శక్తి కలిగినవారు. ఆలోచన శక్తి, తరక శక్తి మహిళల్లో అపారంగా ఉంది. వారిని విద్యావంతులు చేసి, నైపుణ్యాలను పెంపొందిస్తే సమాజ అభివృద్ధి వేగంగా జరుగుతుంది. ప్రపంచంలో ఏ దేశమైనా మహిళా సాధికారత ఉన్నప్పుడే అభివృద్ధి చెందుతుంది అని మంత్రి పేర్కొన్నారు.మండల సమాఖ్యలు, జిల్లా సమాఖ్యలు జాతీయ రహదారుల వెంట ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించి దరఖాస్తు చేయాలని సూచిస్తూ, ఆ భూములపై మహిళా సంఘాలు వ్యాపారాలు చేపట్టేందుకు లోన్లు, అవకాశాలు అందిస్తామని అన్నారు. మహిళలు కొత్త వ్యాపార ప్రణాళికలు రూపొందించి మరిన్ని రంగాల్లో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మూడు విడతల్లో రూ.50 కోట్లు వడ్డీ లేని రుణాలను పంపిణీ చేయనుంది. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడం మా ప్రభుత్వ ధ్యేయం అని మంత్రి పేర్కొన్నారు

## ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించాలి

**– ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**– గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై ఆర్ఓ, ఏఆర్ఓలకు శిక్షణ**



మేకార్తి దినపత్రిక నవంబర్ – 25
సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

గ్రామ పంచాయతీ ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ ఆఫీసర్ (ఆర్ఓ), అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్(ఏఆర్ఓ)లకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ హాజరై మాట్లాడారు.సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్ స్వీకరణ, పరిశీలన, స్క్రూటినీ, అప్పీళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటీ చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా అవసరమైన మార్గదర్శకాల ప్రకారం చేయాలని సూచించారు.శిక్షణలో డీపీఓ శర్ఫుద్దిన్, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ కు ఘన సన్మానం



మేకార్తి దినపత్రిక,

మంగళవారం ఆదర్శనగర్ శివాలయం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎంపిక అయిన వైద్యుల అంజన్ కుమార్ ను ఘనంగా సన్మానించారు,ఈ సందర్భంగా శివాలయం అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మెతుకు కనకయ్య,కమిటీ సభ్యులు అంజన్ కుమార్ ను శాలువాతో సత్కరించి,పుష్పగుచ్ఛం అందజేశారు.నగర అభివృద్ధి,ప్రజా సమస్యల పరిష్కారంపై ఆయన తీసుకుంటున్న కృషిని ప్రసంశిస్తూ పలువురు మాట్లాడారు.భవిష్యత్తులో అంజన్ కుమార్ మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు,ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు,స్థానిక నాయకులు,కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మోగిన సర్పంచ్ ఎన్నికల నగారా నేటి నుండి ఎన్నికల కోడ్ అమల్లోకి

గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల షెడ్యూల్‌ను ఈసీ ( రాష్ట్ర ఎన్నికల సంఘం) విడుదల చేసింది. దీంతో నేటి నుండి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చింది. ఈసారి ఎన్నికలు మూడుదఫాలుగా నిర్వహించనున్నట్లు అధికారులు ప్రకటించారు. మొదటి దఫా: నామినేషన్: 27 నవంబర్ పోలింగ్: 11 డిసెంబర్
రెండో దఫా:నామినేషన్: 30 నవంబర్ పోలింగ్: 14 డిసెంబర్
మూడో దఫా: నామినేషన్: 3 డిసెంబర్ పోలింగ్: 17 డిసెంబర్ ఉదయం 7.00 నుండి 1.00 గంటలకు పోలింగ్...అదేరోజు కౌంటింగ్ ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, శాంతియుతంగా సాగేందుకు సంబంధిత శాఖలు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాయి.

# బీసీల పై కాంగ్రెస్ కపట ప్రేమ

మేకార్తి దినపత్రిక, నవంబర్ 25 సిరిసిల్లజిల్లా ప్రతినిధి

**దొంగతనం కేసులో ఒక వ్యక్తికి ఆరు నెలల జైలు శిక్ష.**

దొంగతనం కేసులో ఒక వ్యక్తికి ఆరు నెలల జైలు శిక్ష విధిస్తూ సిరిసిల్ల ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ మంగళవారం తీర్పు వెల్లడించినట్లు సిరిసిల్ల పట్టణ సిఐ కృష్ణ తెలిపారు. ఈ మేరకు సీఐ మాట్లాడుతూ పెద్ద లింగాపూర్ గ్రామానికి చెందిన శీలం బాబు అను అతను తేదీ.30/06/ 2025 రోజున తన భార్య శీలం పద్మ సిరిసిల్లలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు డెలివరీ కాగా అతను తన భార్యతో పాటు ఆసుపత్రి నందు ఉన్నాను అని తెల్లారి అనగా 01/07/2025 రోజున ఉదయం 06:30 గంటలకు నా భార్యకు టిఫిన్ గురించి బయటకు నా యొక్క బైకు హెూండా డ్రీమ్ యుగాపై %ూ్రా 15 దీవీ% 6708 వెళ్లి తిరిగి టిఫిన్ తీసుకుని ఏడు గంటలకు సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రిలోని ఎమర్జెన్సీ రూమ్ దగ్గర నా యొక్క బైకు హెూండా డ్రీమ్ యుగా బైక్ నెంబర్ ఏపీ 15 బీఎం 6708 పార్కింగ్ చేసి లోపల ఉన్న నా భార్యాభర్తకు వెళ్ళినాను తిరిగి ఉదయం 8 గంటలకు పని నిమిత్తం బయటకు రాక బైక్ కనిపించలేదు చుట్టూ ప్రక్కల వెతికిన కూడా బైక్ కనిపించలేదు గుర్తులేని దొంగలు నా యొక్క బైక్ను దొంగలించినారని శీలం బాబు పెద్ద లింగాపూర్ గ్రామానికి చెందిన అతను సిరిసిల్ల స్టేషన్లో ఫిర్యాదు ఫిర్యాదు చేయగా ఇప్పటి ఎస్ఐ కే వినీత రెడ్డి ఎఫ్ఐఆర్ నమోదు చేసి దొంగతనం చేసిన దుర్మిట్ల నరేష్ అను అతన్ని అరెస్టు చేసి రిమాండ్ తరలించి అనంతరం కోర్టులో షార్జిషీట్ దాఖలు చేసినారు తర్వాత సీఎం ఎస్ఎస్ శ్రావణ్ ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ వేముల నరేష్ నలుగురు సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టినారు ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ చలమల సందీప్ వాదించగా కేసు పూర్వపరాలు పరిశీలించిన న్యాయమూర్తి ప్రవీణ్ నేరస్తుడు అయిన గుర్మిట్ల నరేష్కు ఆరు నెలల కఠిన కారాగార జైలు శిక్ష వేధించడం జరిగిందని సిరిసిల్ల పట్టణ సిఐ కృష్ణ తెలిపారు.

# బీజెపీ రాష్ట్ర నాయకులు, బీ సీ జె ఏ సీ కోకన్వీర్ కొక్కు దేవేందర్ యాదవ్

మేకార్తి దినపత్రిక నవంబర్ 25 గంభీరావుపేట మండల రిపోర్టర్



గంభీరావుపేట : తెలంగాణా గ్రామ పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్ ల పై జిల్లాల వారీగా నోటిఫికేషన్ లు జారి అయ్యాయి. ప్రభుత్వం జీ ఓ 46 ప్రకారం 50 శాతం రిజర్వేషన్లతో స్థానాలు ఖరారు చేస్తూ గేజిట్ విడుదల చేసింది.ఇందులో ఎస్సీ, ఎస్టీ పంచాయతీ ల రెసర్వేషన్ లు యాదాతతముగా ఉండగా.. బీసీ లకు 22 శాతం మాత్రమే అమలు చేస్తుందడంతో బీసీ లకు అన్యాయం జరుగుతుంది.బీసీలకు 42శాత%శీ% ఇస్తామన్నా కాంగ్రెస్ ప్రభుత్వం... 22 శాతం మాత్రమే ఇచ్చి పబ్బం గడుపుకుంటుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీ సీ లకు సమూచిత స్థానం కల్పించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా పోరాడుతాం. కాంగ్రెస్, బీ ఆర్ ఎస్ పార్టీ లు బీ సీ ల పై మాయమాటలు చెప్పి మోసం చేస్తున్నాయి. బీ సీ లకు 42 శాతం అమలు చేయకుంటే బీసీ లు చూస్తూ ఊరుకోరు.బీసీ లంతా ఏకమై రాజ్యాధికారం కోసం ఉద్యమిస్తారు.

# బిసి జెఏసి ఆధ్వర్యంలో నర్సంపేటలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దిష్టి బొమ్మ దహనం

**– పాల్గొన్న బీసీ జేఏసీ వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్...**
**– బీసీ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు..**

నమస్తే ఇందూర్ నర్సంపేట ప్రతినిధి: కూస సుదర్శన్



నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీ జెఏసి వైస్ చైర్మన్ కడారి సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దిష్టి బొమ్మల దహనం కార్యక్రమంలో బీసీ జెఏసి వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లను 42 శాతం అమలు చేయకుండా సర్పంచ్ ల ఎన్నికలకు వెళ్లడాన్ని నిరసిస్తూ రాష్ట్ర బిసి జెఏసి కమిటీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ఇచ్చిన పిలుపు మేరకు వరంగల్ జిల్లా వ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టి బొమ్మల దహనం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించిన తర్వాతనే ఏ ఎన్నికల నైనా నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీని తుంగలో తొక్కి రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ఎన్నికలకు వెళ్లడాన్ని తీవ్రంగా ఖండించారు. జిఓ 46 తో బీసీ లను రాజకీయ సమాధి చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో జిఓ నెంబర్ 9 విడుదల చేసిన ప్రభుత్వంమే ఇప్పుడు జీవో నెంబర్ 46 ను విడుదల చేసి బీసీలకు ద్రోహం చేసిందని జీవో నెంబర్ 46 ను రద్దు చేసే వరకు రాష్ట్ర ప్రభుత్వం పై బీసీల పోరాటం ఆగదని బీసీ రిజర్వేషన్లను తగ్గిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 46 ను తక్షణమే రద్దు చేయాలని లేని పక్షంలో బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# పరకాల నియోజకవర్గంలో మహిళలకు వడ్డీ రహిత రుణాల పంపిణీ

మేకార్తి దినపత్రిక, నవంబర్ 25,



మహిళల ఆర్థిక శక్తీకరణ కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపట్టిన వడ్డీ రహిత రుణాల పంపిణీ కార్యక్రమం శనివారం హనుమకొండ భవానీనగర్‌లో జరిగింది. పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి సంఘాలకు చెక్కులను అందజేశారు. ముందుగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. ఇప్పటివరకు మూడు విడతల్లో వడ్డీ రహిత రుణాలు పంపిణీ చేయగా, ఇది నాల్గో విడత అని పేర్కొన్నారు. ఏటా రూ.25 వేల కోట్లకు తక్కువ కాకుండా రుణాలు మంజూరు చేస్తూ, వడ్డీ మొత్తాన్ని ప్రభుత్వం భరిస్తుందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళా సంఘాలకు చెల్లించాల్సిన రూ.3,500 కోట్ల వడ్డీని నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. పరకాల నియోజకవర్గంలో ఇప్పటికే 14 కోట్ల రూపాయలు నాలుగు విడతల్లో పంపిణీ చేసి, 28,880 మంది మహిళలు లబ్ధి పొందినట్లు వెల్లడించారు. స్వయం సహాయక సంఘాలను బలపరచడం, మహిళల స్వావలంబన పెంపు ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని చెప్పారు. పరకాల మహిళా డైరీలో ప్రతి మహిళ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. తరువాత లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.

# పర్సనల్ అధికారి అదనపు బాధ్యతలు స్వీకరణ

**– ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థలో మునీందర్‌కు ఘన సన్మానం**

మేకార్తి దినపత్రిక, నవంబర్ 25,



ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ కరీంనగర్ సర్కిల్ కార్యాలయంలో జూనియర్ లెక్కల అధికారి (న్యాయ)గా పనిచేస్తున్న ఎస్. మునీందర్ పర్సనల్ అధికారి గా అదనపు బాధ్యతలు స్వీకరించిన సందర్భాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం ఆయనను ఘనంగా సన్మానించింది.ఈ కార్యక్రమంలో టీఆర్‌వీకేఎస్ రీజినల్ అధ్యక్షుడు నజీబుద్దీన్, సంస్థ నిర్వాహక కార్యదర్శి ఆసిరి ప్రకాశ్, డివిజన్ కార్యదర్శి కామ తిరుపతి, సిటీ సర్కిల్ కార్యదర్శి జి.సంజీవ్, రూరల్ డివిజన్ కార్యదర్శి తాజుద్దీన్, చిట్టంపల్లి మాధవ్, శ్రీకాంత్, మధు (జూనియర్ లెక్కల అధికారి) తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద బాధితులకు సత్వర సేవలు అందించాలి:108 జిల్లా మేనేజర్ సయ్యద్ ఇమ్రాన్

మేకార్తి దినపత్రిక, నవంబర్ 25,



రోడ్డు ప్రమాద, అత్యవసర పరిస్థితుల్లో బాధితులకు సత్వర అత్యవసర వైద్య సేవలు అందించాలని కరీంనగర్ 108 జిల్లా మేనేజర్ సయ్యద్ ఇమ్రాన్ 108 సిబ్బందికి సూచించారు. మంగళ వారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని 108 అంబులెన్స్ లను ఆకస్మిక తనిఖీ నిర్వహించి అంబులెన్స్ లోని ఆక్సిజన్ నిల్వలు,ఔషధాలు , స్టాక్ రికార్డులు, వైద్య పరికరాలు పరిశీలించారు. ఇటీవల జరుగుతున్న రోడ్డు ప్రమాదాల కేసులు,శీతాకాలంలో ఎక్కువగా వచ్చే అస్తమా కేసుల పై అప్రమత్తంగా ఉండి సేవలు అందించాలని సూచించారు. ఇటీవలి కాలంలో సిబ్బంది అంకిత భావంతో అందించిన సేవలు వారి సమయ స్ఫూర్తిని అభినందించారు.ఈ సందర్భంగా అత్యవసర వైద్య సేవల పై సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది దీకొండ సుధాకర్, కామ రవి, కసిరెడ్డి శ్రీనివాస రెడ్డి, తీగల ఎల్లా గౌడ్, రమేష్, పీరెళ్ల అశోక్,అన్వేష్, నగేష్, మచ్చ మహేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మనుగొండ మహిళా సంఘాలకు 100 కుర్చీలు బహుకరించిన అల్లం బాలకిషోర్ రెడ్డి

మేకార్తి దినపత్రిక, నవంబర్ 25,



మనుగొండ గ్రామ కమ్యూనిటీ హాల్‌లో మహిళలు కుర్చీల లేమితో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని తెలుసుకున్న అల్లం బాలకిషోర్ రెడ్డి తక్షణమే స్పందించారు. ప్రజాసేవ పట్ల ఉన్న అభిమానం, సహకార భావంతో ఆయన సోమవారం 100 కుర్చీలను మహిళా సమాఖ్యకు కానుకగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఎ లు కందుకూరి కిరణ్, కంబాల సాంబరాజు పాల్గొన్నారు. మహిళలు ఈ సాయం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్ర వైద్య ఆరోగ్య అండ్ సైన్స్ టెక్నాలజీ శాఖల మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ గారి ఆదేశానుసారం

మేకార్తి దినపత్రిక, నవంబర్ 25,
ఈరోజు అందోల్ నియోజకవర్గం లోని అల్లాదుర్గ్, రేగో డ్, టేక్మాల్ , మండలాలకి సంబంధించి వట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి కొప్పుల లక్ష్మి శేషారెడ్డి గారి అధ్యక్షతన 18 సంవత్సరాలు పైబడిన మహిళలందరికీ ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మన మెదక్ జిల్లా కలెక్టర్ గారు రాహుల్ రాజుగారు , అడిషనల్ డిఆర్డిఏ సరస్వతి ఆర్డీవో రామ దేవి, %ఎశీ% ఎల్లయ్య, అల్లాదుర్గ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి గారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఇందిర మహిళా శక్తి కార్యక్రమంలో ద్వారా ఎన్నో రకాల సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి అని ఆయన అన్నారు అలాగే కలెక్టర్ గారు మాట్లాడుతూ జిల్లాలో




ద్వాక్రా మహిళలకు ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ పథకాల ద్వారా కలిగిన ప్రయోజనాలను వివరించారు కలెక్టర్ గారి వెంట ఎమ్మార్వో మల్లయ్య , ఎంపీడీవో వేద ప్రకాష్ రెడ్డి గారు, ఏపీఎం రుక్మిణి, సీసీ కెమెరా బేతయ్య పిసిసి నెంబర్ మున్నూరు కిషన్, రేగోడు మండల పార్టీ అధ్యక్షుడు దిగంబరావ్, టేక్మాల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మ రమేష్, అల్లాదుర్గ్ మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుభాష్ రావు, నరసింహారెడ్డి, అందోల్ నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ శివాజీ రావు,మాజీ ఎంపిటిసి విట్టల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బాలకిషన్, ఉప అధ్యక్షులు బెతయ్య, మాజీ జడ్పిటిసి రాజేందర్ పటేల్, యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, టేక్మా ల్ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగమేశ్వర్ గౌడ్ ,యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ మహేష్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీశైలం, సాయిలు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ జైపాల్, అంజాగౌడ్, రాజా గౌడ్, శశిధర్ రెడ్డి, శ్రీనివాస్, చెన్నప్ప, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు బేతాయ, బాలరాజ్, శీను, కేశ నాయక్, జెమినీ భాయ్, సంజీవరెడ్డి, రఘురాం రెడ్డి, చోటు బాయ్, శ్రీకాంత్, షరీఫ్, వెంకట్, రాజు, తుకారం, రంజిత్, శ్రీనివాస్ గౌడ్ , సురేష్ సెట్ , సదానందం ,సాయిబాబా, నర్సింలు, శేకర్ పాటలే, బుమారెడ్డి, మదర్ బయ్, రములు, శీను,సత్యనారాయణ, జైపాల్ నాయక్ , ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బాల్య నాయక్,వివిధ మండలాల నాయకులు మహిళ సంఘాల సభ్యురాలు అధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మహిళలకు సరియైన గౌరవం.

- పిచేర్యాగడి తండాలో మహిళలకు చీరల పంపిణీ
- మహిళా సాధికారతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

మేకార్తి దినపత్రిక, నవంబర్ 25,
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహిర్ మండల్ పిచేర్యాగడి తండాలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమమును ఐకెపి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య అతిథుల మధ్య



మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కోహిర్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు రాథోడ్ వినోద్ కుమార్ మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని పథకాలలో మహిళలకు పెద్ద పీటను వేస్తుందని,మహిళా సాధికారతే లక్ష్యంగా ముందుకు పోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిపిఓ శ్రీనివాస్,మాజీ సర్పంచ్ చందర్,ఐకెపి సీఎ రవీందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్,నర్సింగ్,రాజు, దశరథ్,విజేందర్, తారసింగ్,కృష్ణ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు రామావత్ మంగు,సుశీల బాయి,మహిళాలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో కలిసి కలెక్టర్ భోజనం

మేకార్తి దినపత్రిక, నవంబర్ 25,



సంగారెడ్డి పట్టణంలోని బీసీ వసతి గృహాన్ని కలెక్టర్ ప్రావీణ్య మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం నాణ్యత చాలా బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు ప్రభుత్వం నాణ్యమైన భోజనాన్ని అందిస్తుందని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జగదీష్ పాల్గొన్నారు.

# విద్యార్థుల సంక్షేమం మా ప్రాధాన్యం ప్రభుత్వ హాస్టల్స్ అభివృద్ధికి కార్పొరేట్ సంస్థలు ముందుకు రావాలి కలెక్టర్ పి. ప్రావీణ్య .

- విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెరగాలి నాణ్యమైన వసతులపై కలెక్టర్ దృష్టి.

మేకార్తి దినపత్రిక, నవంబర్ 25,
జిల్లాలోని బీసీ విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ హాస్టల్స్‌ను మరింత మెరుగుపర్చడంలో కార్పొరేట్ సంస్థలు భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. సంగారెడ్డిలోని బీసీ అభివృద్ధి కార్యాలయం ఆధ్వర్యంలో సంగారెడ్డి బీసీ బాలుర వసతి గృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంగళవారం సంగారెడ్డి పట్టణం లోని బాలురవసతిగృహం విద్యార్థులకు , హాస్టల్ గడ్డ బీసీ బాలికల వసతి గృహం విద్యార్థులకు కిర్బీ సంస్థ, సి.ఎస్.ఆర్. నిధుల ద్వారా స్టెయిన్లెస్ స్టీల్ ప్లేట్లు, గ్లాసులు, స్కూల్ బ్యాగులు, ట్రంక్



బాక్సులను, జిల్లా కలెక్టర్ పి . ప్రావీణ్య ,అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తో కలిసి విద్యార్థులకు అందజేశారు. జిల్లా లోని 34 బిసి హాస్టల్ విద్యార్థులకు కిర్బీ సంస్థ సిఎస్ఆర్ నిధులు 29.89 లక్షల రూ. ద్వారా అందించిన స్టెయిన్లెస్ స్టీల్ ప్లేట్లు (3102), గ్లాసులు (3102), స్కూల్ బ్యాగులు (1681), ట్రంక్ బాక్సులు (1681) వంటి వస్తువులను జిల్లా కలెక్టర్ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ .. వసతి గృహాల విద్యార్థుల కోసం నాణ్యమైన వసతులు కల్పించడం ప్రభుత్వ బాధ్యత. అయితే సమాజం, సంస్థలు బాధ్యతగా ముందుకు వస్తే విద్యార్థుల భవిష్యత్తు మరింత బలోపేతం అవుతుంది అని తెలిపారు. విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణంలో కావడం కోసమే కార్పొరేట్ సంస్థల సహకారంతో ఉపకరణాలు పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. సంక్షేమ వసతి గృహాల విద్యార్థులు శాత శాతం ఉత్తీర్ణమి సాధించాలని, మంచి మార్కులు విద్యార్థులు సాధిస్తే మరోసారి వచ్చే విద్యార్థులకు ఘనంగా సన్మానించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ ప్రావిణ్య ప్రసంగం విద్యార్థుల్లో ఉత్తేజం నింపింది. అనంతరం హాస్టల్ విద్యార్థులతో కలిసి ,వారి మధ్య కూర్చొని వాళ్లతో పాటు అల్పాహారం తీసుకున్నారు. వారి వసతి, భోజన ఏర్పాట్లు ఎలా ఉన్నాయో ప్రత్యక్షంగా విద్యార్థిలను అడిగి తెలుసుకున్నారు .ఈ సందర్భముగా బి సి సంక్షేమాధికారి జగదీశ్ మాట్లాడుతూ ... సంక్షేమ వసతి గృహం విద్యార్థులకు కిర్బీ సంస్థ ద్వారా సిఎస్ఆర్ నిధులతో పంపిణీ చేసిన ఉపకరణాలు , విద్యా సౌకర్యాలకు ఎంతో మేలు చేస్తాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, హాస్టల్స్ అభివృద్ధిలో భాగంగా ముందుకు వచ్చిన కిర్బీ సంస్థకు అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కిర్బీ సంస్థ వైస్ ప్రెసిడెంట్ రాజ మహేంద్ర , హెచ్ ఆర్ నాగరాజు , వార్డెన్ గౌసుద్దీన్, సంబంధిత శాఖల అధికారులు , ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

# జగ్గారెడ్డి సంచలన ప్రకటన

మేకార్తి దినపత్రిక, నవంబర్ 25,
వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సంగారెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నిర్మల రెడ్డి పోటీ చేస్తుందని జ ఎస్సీగ్గారెడ్డి ప్రకటించారు. మల్కాపూర్ శివారులోని శ్రీవెంకటేశ్వర గార్డెన్లో కార్యకర్తల సమావేశం మంగళవారం నిర్వహించారు. అభ్యర్థి విషయంలో ఎవరూ డౌట్ పడవద్దని నిర్మలా రెడ్డి రెడ్డి పోటీ చేస్తుందని చెప్పారు. నిర్మలా రెడ్డిని గెలిపించుకోవాలని సూచించారు.



# దిగ్వాల్లో ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ..!

ముఖ్య అతిథులు :- ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగ రెడ్డి.

మేకార్తి దినపత్రిక, నవంబర్ 25,
జహీరాబాద్ నియోజకవర్గంలోని దిగ్వాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమును ఐకెపి ఆధ్వర్యంలో ముఖ్య అతిథుల ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి వారిచే ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమం గ్రామ పంచాయతీ పరిధిలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆత్మ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని స్వయం సహాయక సభ్యులకు ఇందిరా మహిళ శక్తి ద్వారా చేనేత చీరలను పంపిణీ చేయడం చాలా గొప్పం





విషయం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని వారు వ్యాఖ్యానించారు, అందులో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం స్వయం సహాయక సభ్యుల రుణాలు మాఫీ చేయడం, వడ్డీ లేని రుణాలు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఐకెపి కోహిర్ మండల అధ్యక్షురాలు ఎస్ చంద్రకళ,ఐకెపి సిబ్బంది సీసీ, వీ ఓ ఏ లు, ద్వాక్రా గ్రూప్ సంఘ ల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వం, ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంద్రమ్మ చీరల పంపిణీ

మేకార్తి దినపత్రిక, నవంబర్ 25,

ఝరాసగం మండలంలోని బొప్పన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ చీరాల పంపిణీ...

మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని, ఆమె స్ఫూర్తితోనే మహిళలకు రిజర్వేషన్లు, వడ్డీ లెని రుణాలు, ఉచిత బస్సు



ప్రయాణం వంటి కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు.. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి, కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు.. రేషన్ కార్డు ఉన్న పేదరికపు కుటుంబాల్లోని మహిళలు, వితంతువులు, వృద్ధాప్య మహిళలు అందరికీ ఈ చీరలు పంపిణీ చేస్తున్నారు అని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో బొప్పన్ పల్లి గ్రామ పంచాయతీ సెక్రెటరీ అనిల్ పాటిల్, కాంగ్రెస్ పార్టీ మండల మైనారిటీ అధ్యక్షుడు సయ్యద్ షకీల్, మాజీ సర్పంచ్ బాలయ్య మాజీ ఉపసర్పంచ్ అమృత్, ఫీల్ అసిస్టెంట్ ఎం నవీన్, డీలర్ సత్తార్, వి. ఓ. ఎ లీడర్ కే స్వరూప అంగన్వాడి టీచర్ వసంత లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి మొగులయ్య, ప్రవీణ్ కుమార్, బసిరెడ్డి, రామ్ రెడ్డి కాంతయ్య, ప్రవీణ్ కుమార్, రాములు, గాలయ్య ఆడపడుచులు ద్వాక్రా మహిళలు . గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# మునిపల్లి మండలం స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాల పంపిణీ

మేకార్తి దినపత్రిక, నవంబర్ 25,
రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని ప్రజా ప్రభుత్వం లక్ష్యంగా .తెలంగాణ ప్రభుత్వం మహిళా స్వయం సహాయక సంఘాల సాధికారతకు పెద్ద పీట వేస్తూ, రేపు (నవంబరు 25 న) మహిళా సభ్యులకు వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమ%శీ%లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు%డ%మజీ




ఎంపీటీసీ లు%డ%సర్పంచ్ లు,%ూఎఎడ జూంఝు% డైరెక్టర్స్,గ్రామశాఖ అధ్యక్షులు,యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు సోషల్ మీడియా,తదితరులు పాల్గొనగలరు - మండల సమాఖ్య, గ్రామ సమాఖ్యల నాయకులు, సభ్యులు, నాయకులు అందరూ హాజరు కాగలరు. తేదీ : 25.11.2025, ఉదయం 11:00 గంటలకు వేదిక %వీూణూ% కార్యాలయం మునిపల్లి మండలం. ఇట్లు మంతూర్ సుధాకర్ రెడ్డి %ూఎఏ% చైర్మెన్- రాయికోడ్ %ూ%.సతీష్ కుమార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మునిపల్లి.

# రోడ్డు ప్రమాద భాధితుడిని ఆసుపత్రికి తరలించిన ఇన్స్పెక్టర్ కిషన్

మేకార్తి దినపత్రిక, నవంబర్ 25,
మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీస్ ట్రైనింగ్ సెంటర్ సమీపంలో సోమవారం సాయంత్రం ప్రమాదం జరిగింది. %ూూ29దీఔ%8303 బైక్‌పై ప్రయాణిస్తున్న ఆకుల శశాంక్, సాయిరాం అనుకోకుండా డివైడర్‌పై పడిపోవడంతో శశాంక్‌కు తలకు తీవ్ర గాయం, ఎడమ చేయి విరగడం, అధిక రక్తస్రావం జరిగింది. సమాచారం అందుకున్న మడికొండ పోలీసులు ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్ ఆధ్వర్యంలో వెంటనే అక్కడికి చేరుకొని బంధువులకు సమాచారం ఇచ్చారు. అంబులెన్స్ ఆలస్యమవుతుండటంతో, పోలీసులే తమ వాహనంలో శశాంక్‌ను రోహిణి ఆసుపత్రికి తరలించారు. సకాలంలో స్పందించిన పోలీసు సిబ్బందిని అక్కడ ఉన్న ప్రజలు అభినందించారు.



# శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు: వలయాధికారి

మేకార్తి దినపత్రిక, నవంబర్ 25,
జహీరాబాద్ గ్రామీణ వలయాధికారి జక్కుల హన్మంతు సోమవారం పోలీసు స్టేషన్ ఆవరణలో పాత నేరస్థులను బైండోవర్ చేసిన అనంతరం మాట్లాడుతూ, సమాజంలో శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, అసాంఘిక కార్యకలాపాలు,చట్టవ్యతిరేక పనులు చేసే వారిపై పోలీసుల నిఘా ఉంటుందని తెలిపారు. రౌడీషీటర్లు బెదిరించినా,అక్రమ వసూళ్లకు పాల్పడినా, శాంతిభద్రతలకు విఘాతం కల్గించినా డీజీ, ఎస్పీల ఆదేశానుసారం కఠిన చర్యలు తీసుకుని జైలుకు పంపుతామని హెచ్చరించారు. సర్కిల్లో మొత్తం 39 మంది రౌడీషీటర్లు ఉన్నారని, వారందరికీ బైండోవర్ చేసి క్రమశిక్షణ రహిత కార్యకలాపాలు చేపడితే చర్యలు ఉంటాయని, వారిపై ఎప్పుడూ పోలీసుల ప్రత్యేక నిఘా ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో రాయికోడ్ ఎస్సై యం.చైతన్య కిరణ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# అంజన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు

మేకార్తి దినపత్రిక, నవంబర్ 25,

మల్యాల మండలం ముత్యంపేట పరిధిలోని కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానం ఆలయానికి భక్తులు పోటెత్తారు మంగళవారం ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు వచ్చారు బేతాళ స్వామి ఆలయం రామాలయం దర్శించుకుని మొక్కులు చెల్లించారు. భక్తులు లడ్డూ ప్రసాదం కౌంటర్ దగ్గర అధిక సంఖ్యలో భక్తులు క్యూ కట్టారు ఆలయ అర్చకులు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు ఆలయ అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు పర్యవేక్షిస్తున్నారు



# ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి నివాసంలో అయోధ్యలో రామాలయ ధ్వజరోహణం

మేకార్తి దినపత్రిక, నవంబర్ 25,



అయోధ్యలో అద్భుత ఘట్టం. మోడీ చేతులమీదుగా అయోధ్య లో రామలయ ద్వాజారోహనం కార్యక్రమన్ని బీజేపీ సీనియర్ నాయకులతో కలసి అంకాపూర్ లో తన నివాసం లో టీవీ లో తిలకించిన బీజేపీ ఆర్మూర్ శాసనసభ్యులు పైడి రాకేష్ రెడ్డి ఇట్టి కార్యక్రమం లో బీజేపీ జిల్లా నాయకులు కలిగొట గంగాధర్, పోల్కం వేణు, పెంటయ్య, ఆలూరు సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేసిన మహేష్

మేకార్తి దినపత్రిక, నవంబర్ 25,

జగిత్యాల జిల్లాలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న స్థానిక మహిళకి అత్యవసర రక్తం అవసరమై, మల్యాల బ్లడ్ డోనార్స్ గ్రూప్ నుంచి సమాచారం అందుకున్న మల్యాల మండల రక్తదాత మహేష్ (మద్దుట్ల) స్వచ్ఛందంగా స్పందించి, జగిత్యాల బ్లడ్ బ్యాంక్‌కి చేరుకొని రక్తం అందించారు. ఈ సహాయ చర్యకు మల్యాల బ్లడ్ డోనార్స్ వారు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. మహేష్ నీ ప్రధాన సహకారం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు



# ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ వేడుకలు

మేకార్తి దినపత్రిక, నవంబర్ 25,



పెనుబల్లి మండలం సీతారాంపురం గ్రామంలో అక్కసాని వంశీ లత ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేసిన సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు అందించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క కి రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి తుమ్మల నాగేశ్వరావు కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ సత్తుపల్లి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాథ్ టేకులపల్లి శ్రీనివాస్ రెడ్డి గూడూరు మాధవరెడ్డి కర్రీ వెంకటేశ్వరరావు కర్రీ కమలాకర్ బొర్రా కోటేశ్వరరావు పెనుబల్లి మండలం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సీతారాంపురం ఇందిరమ్మ కమిటీ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు యూత్ కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# కాంగ్రెస్ నాయకులకి "మహిళ సాధికారత" అనే పదాలకి అర్థం తెలుసా అని ప్రశ్నిస్తున్న - టీఆర్పి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్యోతి పండాల్

మేకార్తి దినపత్రిక, నవంబర్ 25,

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ నాయకులకి "మహిళా సాధికారత" లేదా "మహిళల సాధికారత" అనే పదాలకి అర్థం తెలుసా అని అడుగుతున్నాను. నేను బీజేపీ లో ఉన్నప్పుడు బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కి పిలుపునిచ్చినప్పుడు, మీ రేవంత్ రెడ్డి ఆడపిల్లలకు భయపడి రాష్ట్రంలో ఎక్కడికక్కడ పోలీసు వాళ్లని ఇండ్ల మీదికి పంపించి నైటీల పైన ఉన్న మహిళలని బజార్లోకి తీసుకొచ్చి అరెస్ట్ చేయించారు. అలాగే నేను వ్యక్తిగత పనిమీద హైదరాబాద్ కి వెళ్ళినప్పుడు నేనున్న అపార్ట్మెంట్ లొకేషన్ ట్రేస్ కాకపోయినా చాలా ఇబ్బందులు పడి గంటసేపు ట్రేస్ చేసి నేను బాత్రూంలో స్నానం చేస్తుంటే పోలీసు వాళ్లని నా బాత్ రూమ్ వరకి పంపించి అరెస్టు చేసి పంజాగుట్ట పోలీస్ స్టేషన్ కి తరలించిన గొప్ప చరిత్ర మీ రేవంత్ రెడ్డికి, మీ కాంగ్రెస్ పార్టీకే చెల్లుతుంది. మీ కాంగ్రెస్ వాళ్లు అరెస్టులతోనే ఆగకుండా, రోజంతా తినడానికి తిండి పెట్టకుండా, వాష్ రూమ్ కి వెళ్తే కూడా ఒక లేడీ కానిస్టేబుల్ ని బాత్రూం వరికి పంపించి హరాస్మెంట్ చేసిన చరిత్ర కూడా మీ కాంగ్రెస్ వాళ్లకే దక్కుతుంది. రాష్ట్రంలో తల్లికి, చెల్లికి, ఆలి కి తేడా లేకుండా కామంతో కళ్ళు మూసుకుపోయి హత్యాచారాలు చేస్తుంటే, దేవతా విగ్రహాల చీరలు లాగుతుంటే కట్టడి చేయలేకపోయింది మీ అసమర్థతప్రభుత్వం. ఒక పక్క రాష్ట్రంలో ఇలాంటి అరాచకాలు చేస్తూ మీ రేవంత్ రెడ్డి మహిళల సాధికారత కోసం కృషి చేస్తున్నాము అని నిన్న కొడంగల్ ప్రెస్ మీట్ లో నీతి మాటలు మాట్లాడుతుంటే "దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లుంది". ఇక జహీరాబాద్ నియోజకవర్గానికి వస్తే కాంగ్రెస్ నాయకుల అనుచరులు తప్ప తాగి ఒళ్ళు మరిచిపోయి రాత్రి ఒంటిగంటకు ఫోను చేసి గొడవ పెట్టుకోవడం జరిగింది. అలాగే ఇంకొక తాగుబోతు ఒళ్ళు మర్చిపోయి రాత్రి 12 గంటలకు, పెళ్లయిన, పెళ్లి కాని మహిళలకు "ఐ లవ్ యు" "ఐ లవ్ యు" అంటూ మెసేజ్లు పెట్టడం జరిగింది, అలాగే షేకాపూర్ లో జరిగిన ఉరుస్ కి హాజరై తిరిగి వస్తున్న మహిళలు ట్రాఫిక్ లో చిక్కుకు పోవడం జరిగింది, ఆ మహిళలకు సహాయం చేయాల్సింది పోయి వాళ్ళని చూసి వెక్కిరి నవ్వులు



నవ్వుతూ వెళ్ళిపోయారు కాంగ్రెస్ నాయకులు. మహిళల పట్ల ఏ కోశానా కూడా సంస్కారం లేని మీ కాంగ్రెస్ నాయకులు మహిళల గురించి గానీ మహిళల సాధికారత గురించి మాట్లాడుతుంటే "మేడి పండు చూడు మేలిమై యుండును పొట్ట విప్పి చూడు పురుగులుండు" అనే మాటలు మీకు చాలా కరెక్ట్ గా సెట్ అవుతాయని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నా. జహీరాబాద్ నియోజకవర్గంలో స్వయం సహాయక గ్రూపుల మహిళలకి చీరల పంపిణీ కార్యక్రమాలు చేపడుతున్నారు. కాంగ్రెస్ నాయకులు కింద ఉన్న అంశాల పైన స్పష్టతనివ్వాలి. 1. స్వయం సహాయక మహిళలకి కాకుండా ఇతర మహిళలకి చీరలు పంపిణీ ఎందుకు చేయడం లేదు? 2. చీరల పంపిణీలు, ఉచిత బస్సు ప్రయాణం ఇవ్వడం వల్ల మహిళలు సాధికారత ఎలా సాధిస్తారో చెప్పాలి? మహిళలకి తులం బంగారం మరియు స్కూటీ లని ఇస్తామని అసెంబ్లీ ఎలక్షన్స్ ముందు హామీ ఇచ్చి ఇప్పుడు కేవలం చీరలతో సరి పెట్టడం చూస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల మనోభావాన్ని దెబ్బతీసేలాగా చిన్నచూపు చూస్తుందని చాలా స్పష్టంగా అర్థం అవుతుంది. మహిళలకు పండగలకి చీరలు ఇవ్వకుండా ఇప్పుడు ఎలాంటి కారణం లేకుండా స్థానిక ఎన్నికల్లో మహిళల ఓట్లని దండుకోవడానికి ఇలాంటి చిల్లర రాజకీయాలు చేస్తుందని చాలా స్పష్టంగా అర్థమవుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సాధికారత పేరుతో మహిళలని మోసం చేస్తున్న దగాకోరు ప్రభుత్వం అని మహిళలు తెలుసుకోవాలి.

ఇట్లు, జ్యోతి పండాల్ టిఆర్పి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారిశక్తి సంస్థ అధ్యక్షురాలు రాష్ట్ర పూలే అవార్డుల గ్రహీత మిస్ అన్స్టాపేబుల్ టైటిల్ విన్నర్ మాజీ శివశక్తి జిల్లా అధ్యక్షురాలు జెపి చారిటబుల్ అండ్ వెల్ఫేర్ ట్రస్ట్ ఫౌండర్

# ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ...

మేకార్తి దినపత్రిక, నవంబర్ 25,

మన ప్రియతమ నాయకులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి రాష్ట్ర వైద్య ఆరోగ్య అండ్ సైన్స్ టెక్నాలజీ శాఖల మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ గారి ఆదేశానుసారం ఈరోజు అందోల్ నియోజకవర్గం లోని అల్లాదుర్గ్, రేగో డ్, టేక్మాల్ , మండలాలకి సంబంధించి వట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ



చైర్మన్ శ్రీమతి కొప్పుల లక్ష్మి శేషారెడ్డి గారి అధ్యక్షతన 18 సంవత్సరాలు పైబడిన మహిళలందరికీ ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మన మెదక్ జిల్లా కలెక్టర్ గారు రాహుల్ రాజుగారు , అడిషనల్ డిఆర్డిఏ సరస్వతి ఆర్డీవో రామ దేవి, %ఎశీ% ఎల్లయ్య, అల్లాదుర్గ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి గారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఇందిర మహిళా శక్తి కార్యక్రమంలో ద్వారా ఎన్నో రకాల సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి అని ఆయన అన్నారు అలాగే కలెక్టర్ గారు మాట్లాడుతూ జిల్లాలో డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ పథకాల ద్వారా కలిగిన ప్రయోజనాలను వివరించారు కలెక్టర్ గారి వెంట ఎమ్మార్వో మల్లయ్య , ఎంపీడీవో వేద ప్రకాష్ రెడ్డి గారు, ఏపీఎం రుక్మిణి, సీసీ కెమెరా బేతయ్య పిసిసి నెంబర్ మున్నూరు కిషన్, రేగోడు మండల పార్టీ అధ్యక్షుడు దిగంబరావ్, టేక్మాల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మ రమేష్, అల్లాదుర్గ్ మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుభాష్ రావు, నరసింహారెడ్డి, అందోల్ నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ శివాజీ రావు,మాజీ ఎంపిటిసి విట్టల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బాలకిషన్, ఉప అధ్యక్షులు బెతయ్య, మాజీ జడ్పిటిసి రాజేందర్ పటేల్, యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, టేక్మా ల్ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగమేశ్వర్ గౌడ్ ,యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ మహేష్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీశైలం, సాయిలు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ జైపాల్, అంజాగౌడ్, రాజా గౌడ్, శశిధర్ రెడ్డి, శ్రీనివాస్, చెన్నప్ప, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు బేతాయ, బాలరాజ్, శీను, కేశ నాయక్, జెమినీ భాయ్, సంజీవరెడ్డి, రఘురాం రెడ్డి, చోటు బాయ్, శ్రీకాంత్, షరీఫ్, వెంకట్, రాజు, తుకారం, రంజిత్, శ్రీనివాస్ గౌడ్ , సురేష్ సెట్ , సదానందం ,సాయిబాబా, నర్సింలు, శేకర్ పాటలే, బుమారెడ్డి, మదర్ బయ్, రములు, శీను,సత్యనారాయణ, జైపాల్ నాయక్ , ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బాల్య నాయక్,వివిధ మండలాల నాయకులు మహిళ సంఘాల సభ్యురాలు అధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# మహిళలను చైతన్యం చేస్తేనే సమాజంలో మార్పు...

:-ఆందోల్‌లో వడ్డీ లేని రుణాల పంపిణీ

మేకార్తి దినపత్రిక, నవంబర్ 25,

ఆందోల్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు వడ్డీ లేని రుణాలను మంగళవారం పంపిణీ చేశారు. మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరై చెక్కులను అందజేశారు. మహిళలను చైతన్యం చేస్తేనే సమాజంలో నిజమైన మార్పు వస్తుంది. మహిళా సాధికారతే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ...అందోల్ నియోజకవర్గంలోని 4039 మహిళా సంఘాలకు రూ.4.52 కోట్లు, జిల్లాలో 15909 సంఘాలకు మొత్తం రూ.18.25 కోట్లు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాలు ఆర్థిక అభివృద్ధికి మార్గదర్శకాలు అవుతున్నాయన్నారు .పావలా వడ్డీ రుణాలను ప్రవేశపెట్టిన ఘనత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డిదే. 1994లోనే మహిళా సంఘాలను బలోపేతం చేసిన ప్రభుత్వ నాయకత్వం ఆయనదే. కిరణ్ కుమార్ రెడ్డి గారి ప్రభుత్వం కూడా సంఘాలకు మద్దతు ఇచ్చింది. అయితే గత పది సంవత్సరాలుగా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల గురించిన మాటే లేకుండా పోయింది. ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను తిరిగి ఆర్థికంగా బలపరుస్తోంది అని మంత్రి దామోదర్ విమర్శించారు. అభయహస్తం, ఆమ్ ఆద్మీ బీమా, గృహ జ్యోతి, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, సబ్సిడీ గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు క్యాంటీన్లు పెట్రోల్ పంపుల కేటాయింపు, సన్న బియ్యం, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గ్రూపులకు భాగస్వామ్యం ప్రజా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలని ఆయన గుర్తుచేశారు. ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలు ఇందిరమ్మను అత్యధిక మెజార్టీతో ఎన్నుకున్న విషయాన్ని ప్రస్తావిస్తూ, ఇందిరమ్మ ఉక్కు మహిళ. బ్యాంకులను జాతీయీకరించిన ఘనత ఆమెదే. భూమిలేని పేదలకు భూములు కేటాయించి వారి జీవితాల్లో వెలుగులు నింపింది కూడా ఇందిరమ్మే అని మంత్రి తెలిపారు. సింగూరు ప్రాజెక్టును టూరిజం హబ్‌గా అభివృద్ధి చేస్తుండటం, సుల్తాన్‌పూర్‌లో జేఎన్టీయూ, నర్సింగ్, పాలిటెక్నిక్, మోడల్ కాలేజీల ఏర్పాటు, గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లు, ప్రభుత్వ ఆస్పత్రుల అప్‌గ్రేడేషన్ ప్రాధాన్యతతో కొనసాగుతున్నాయని వివరించారు. మహిళలు బాధ్యత, నిబద్ధత, కుటుంబాలను నిలబెట్టే శక్తి కలిగినవారు. ఆలోచన శక్తి, తరక శక్తి మహిళల్లో అపారంగా ఉంది. వారిని విద్యావంతులు చేసి, నైపుణ్యాలను పెంపొందిస్తే సమాజ అభివృద్ధి వేగంగా జరుగుతుంది. ప్రపంచంలో ఏ దేశమైనా మహిళా సాధికారత ఉన్నప్పుడే అభివృద్ధి చెందుతుంది అని మంత్రి పేర్కొన్నారు. మండల సమాఖ్యలు, జిల్లా సమాఖ్యలు జాతీయ రహదారుల వెంట ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించి దరఖాస్తు చేయాలని సూచిస్తూ, ఆ భూములపై మహిళా సంఘాలు వ్యాపారాలు చేపట్టేందుకు లోన్లు, అవకాశాలు అందిస్తామని అన్నారు. మహిళలు కొత్త వ్యాపార ప్రణాళికలు రూపొందించి మరిన్ని రంగాల్లో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మూడు విడతల్లో రూ.50 కోట్లు వడ్డీ లేని రుణాలను పంపిణీ చేయనుంది.





# జిల్లాలో పూర్వ ప్రాథమిక విద్య బలోపేతానికి కృషి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్..

మేకార్తి దినపత్రిక, నవంబర్ 25,

జిల్లాలో పూర్వ ప్రాథమిక విద్య బలోపేతానికి కృషి చేస్తున్నట్టు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. కామారెడ్డి జిల్లా స్థాయి పూర్వ ప్రాథమిక బోధకుల ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఆయన జిల్లా కేంద్రంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. జిల్లాలో 70 ప్రాథమిక పాఠశాలలో ఈ సంవత్సరం పూర్వ ప్రాథమిక విద్యను అధికారికంగా ప్రారంభించడం జరిగిందని ఈ పాఠశాలల్లో బోధకులు, ఆయాలను కూడా నియమించామని తెలియజేశారు. నూతనంగా ఏర్పాటు చేయబడిన పూర్వ ప్రాథమిక పాఠశాలల అభివృద్ధి కోసం వాటిలో ఫర్నిచర్ క్రీడా పరికరాలు సరఫరా చేయనున్నట్లు తెలిపారు. అన్ని పాఠశాలలలో విద్యార్థులను ఆకర్షణీయంగా నిలిచే విధంగా రంగు రంగులతో గదులను పెయింటింగ్ వేయించడం జరుగుతుందని,నూతనంగా ఎంపికైన బోధకులు పూర్తిస్థాయి ఆసక్తితో విద్యార్థులను ఆటపాటలతో ఆడిస్తూ నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్యను అందించాలని కోరారు తరగతి గదిలో విద్యార్థులను ఆకట్టుకునే విధంగా జాయ్ ఫుల్ లర్నింగ్ క్లాస్ రూమ్ వాతావరణం ఉండాలని సూచించారు. వచ్చే విద్యా సంవత్సరం వరకు ఈ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా కృషి చేయాలని సూచించారు.



PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com